ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72124

Reg. No. H/SD-6 ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

సంవుటి : 14 సంచిక 235 • సికిందరాబాద్ 2—6—1974 ఆదివారం • 4 పేజీలు : 18 పైసలు

File Copy
113150

జన్మదినము మరియు పెండ్లిండ్లకు
కేక్‌లు
NEELAM bakery
అండ్ ప్రొవిజన్ స్టోర్స్
బ్యాంక్ స్ట్రీట్, టూప్‌బజార్ కార్నర్,
హైదరాబాద్ ఫోన్: 57191.

భార్యాభర్తలు, దార్యానికి మన్నికకు గుర్తుండుకోండి
గణేష్
రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు:
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1—8—1024 కవాడిగూడ, సికిందరాబాద్—3 ఫోన్: 77757

# కమ్యూనికేషన్ల పునరుద్ధరణపై భారత,పాక్ చర్చలు వాయిదా

## అణుశక్తి పరీక్షవల్ల "దిగ్భ్రాంతి" సాకుతో పాకిస్తాన్ ప్రభుత్వ ఏకపక్ష చర్య

న్యూఢిల్లీ, జూన్ 1 (పి.టి.ఐ.)

భారతదేశం ఇటీవల జరిపిన అణుశక్తిసాధనం పరీక్షవల్ల "పాకిస్తాన్ ప్రజలకు కలిగిన దిగ్భ్రాంతి" సాకుగా పేర్కొంటూ, ఉభయ దేశాల మధ్య పోస్టల్, టెలికమ్యూనికేషన్‌సౌకర్యాల పునరుద్ధరణపై చర్చలను పాకిస్తాన్ మరోసారి ఈపర్యాయం ఏకపక్ష చర్యగా వాయిదా వేసింది.

ఈనెల 10 నుండి ఈచర్చలు ప్రారంభము కావలసి ఉన్నది.

అనుకూల వాతావరణం ఏర్పడే వరకు చర్చలు వాయిదా వేయాలని పాకిస్తాన్ పంపిన లేఖ పేర్కొంటున్నది.

తమ భద్రతకు, రక్షణకు తగిన హామీలను పాకిస్తాన్ పొందిన తర్వాతనే భారత—పాక్ చర్చలు జరగగలవని ఇస్లామాబాద్‌లో పాక్ అధికారులు చెబుతున్నట్టు విదేశీవార్తా సంస్థలు పేర్కొంటున్నవి.

గత నెల 22న ప్రధాని ఇందిరాగాంధీ పాక్ ప్రధాని భుట్టోకు వ్రాసిన లేఖ దృష్ట్యా, పాకిస్తాన్ ఇప్పుడు లేవదీసిన వాదానికి ఆధారంలేదనీ, ఇంతవరకు వారే నాడు ఉత్సాహపడుతూ కనబరచిన, ఈ చర్చలు జరగకుండా చేయడానికి పాకిస్తాన్ కల్పించుకొన్న సాకు మాత్రమేనని ఢిల్లీలో అధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు.

ఈచర్చలు క్రితం పర్యాయం జరగవలసిన సమయంలో, యుద్ధ ఖైదీలను గురించి ఆందోళన చెందుతున్న పాక్ ప్రజాభిప్రాయం అనుకూలంగాలేదనీ, ఆ సమస్య పరిష్కారమయ్యేవరకు చర్చలు వాయిదా వేయాలని పాకిస్తాన్ కోరింది.

గత ఆగస్టునాటి ఢిల్లీ ఒప్పందం ప్రకా

( మిగతా 2 వ పేజీలో )

## ఐదవ ప్రణాళికలో నగరంలో సూపర్ ఎల్లాయ్స్ కార్పొరేషన్

కేంద్రమంత్రి శుక్లా వెల్లడి

మచిలీపట్టణం, జూన్ 1 (పి.టి.ఐ)

ఇక్కడ ఉన్న ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని భారతప్రభుత్వం చేపట్టి నూతన మూలధనాలతో విస్తృత పరుస్తుందని కేంద్ర రక్షణఉత్పత్తులశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న ఇక్కడ చెప్పారు.

రక్షణశాఖ తరఫున పెనీ నిర్వహణ బాధ్యతను స్వీకరించిన ఆనంతరం ఉత్పత్తిని రెట్టింపు చేసినందుకు ఆయన కార్మికులను అభినందించారు.

ఈసంస్థ కార్మికులవేతనాలను దేశంలో ఇతరచోట్ల ఉన్న ఇంజనీరింగ్ పరిశ్రమలలోని వేతనాల స్థాయికి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఐదవ ప్రణాళిక కాలంలో 43 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో హైదరాబాద్‌లో సూపర్ ఎల్లాయిస్ కార్పొరేషన్‌ను నెలకొల్పుతారని ఆయన వెల్లడించారు.

## గోలన్ రంగానికి సమితి బలాలు

భద్రతా మండలిలో తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, జూన్ 1 యు.పి.ఐ.

ఇజ్రేల్, సిరియా ప్రభుత్వాలు గోలన్ రంగంలోని తమ తమ సేనలను వెనుకకు రప్పించుకొనడానికి సంబంధించిన ఒప్పందము అమలు కార్యక్రమాన్ని పరిశీలించే నిమిత్తం 1250 మందితో కూడిన ఐక్యరాజ్యసమితి దళాన్ని పంపాలనే అమెరికా—రష్యాల సంయుక్త తీర్మానాన్ని భద్రతా మండలి నిన్న ఆమోదించింది.

తీర్మానాన్ని ఎవ్వరూ వ్యతిరేకించలేదు. అయితే, చైనా, ఇరాన్ మాత్రం వోటింగులో పాల్గొనలేదు.

## ఆరుసూత్రాల పథకంపై కేంద్ర నాయకులతో పి.సి.సి.అధ్యక్షునిచర్చలు

న్యూఢిల్లీ, జూన్ 1 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ నేడు ప్రధాని ఇందిరాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ, హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌ను కలుసుకొని ఆరుసూత్రాల పథకం అమలును గూర్చి చర్చించారు.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రసహాయాన్ని గూర్చి విధాన మండలి ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికను గూర్చి కూడా ఆయన చర్చించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు 3 వ తేదీన ఇక్కడికి వచ్చిన తరువాత యీ చర్చలు కొనసాగుతాయి.

## 22నుండి రాజ్యసభ సమావేశాలు

న్యూఢిల్లీ జూన్ 1 (పి.టి.ఐ)

ఈనెల 22వ తేదీనుండి రాజ్యసభ సమావేశాలు ప్రారంభం కానున్నట్టు నేడిక్కడ ప్రకటించారు.

ఈ సమావేశాలు ఆగస్టు 30 తేదీవరకు జరుగుతాయి.

# భూటాన్ రాజు హత్యకు కుట్ర పన్నిన టిబెటన్ల ముఠా అరెస్టు

## ఆయుధాలు. బాంబుల పటిష్ఠత: పట్టాభిషేక మహోత్సవానికి నిరాఘాటంగా సన్నాహాలు

తింపు, (భూటాన్)జూన్1(పి.టి.ఐ)

భూటాన్‌రాజు జిగ్మి సింఘి వాంగ్‌చుక్‌ను హత్యచేసి, రాజ సౌధాన్ని దగ్ధం చేయడానికి చైనా అనుకూల టిబెటిన్‌లు కొందరు పన్నిన కుట్ర బయట పడినప్పటికి, రాజు పట్టాభిషేకోత్సవానికి సన్నాహాలు యథావిధిగా సాగిపోతూనే ఉన్నాయి.

భూటాన్, యువతీ యువకులు తమ రాజధాని నగరాన్ని రంగురంగుల పతాకాలతో, తోరణాలతో అలంకరిస్తున్నారు. ఈ ఉత్సవానికి వస్తున్న వివిధ దేశాల ప్రముఖులకు వసతి సౌకర్యాలకై భారీ ఎత్తున్న ఏర్పాట్లు జరుగుతున్నాయి.

విదేశ అతిథులకు సకల మర్యాదలు చేయడంలో యువతీయువకులు అధికారులకు స్వచ్ఛందంగా తోడ్పడుతున్నారు.

ట్రంట్‌షోలింగ్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠి, సంభాషణలో, ఈ కుట్ర గురించి ఐక్యరాజ్యసమితితో భూటాన్ రాయబారి క్లుప్తంగా ప్రకటించారు.

భూటాన్ ప్రభుత్వ అధికార ప్రకటనలో ఈ క్రింది వివరాలున్నాయి—

ఈ కుట్ర సంబంధంలో భూటాన్ హోంమంత్రి ఉపమంత్రివంటిపోండంతో సహా 30 మందిని అరెస్టు చేశారు. టిబెటన్ జాతీయుడు, టిబెటన్ శరణార్థుల పునరావాస కల్పనాధికారి, రాయల్ భూటాన్ పోలీసు అధికారి అయిన వాంగ్‌లెండింగ్‌ను కూడా అరెస్టు చేశారు.

పెద్దఎత్తున ఆయుధాలు, తూటాలు, చేతిబాంబులు, విషపదార్థాలు పట్టుబడినవి. టిబెట్‌లో 9 సంవత్సరాలు గడిపి, చైనా అనుకూల కార్యకలాపాలు సాగించిన వ్యక్తిగా పేరుపడిన తామ్‌షింగ్ వాంగ్చి ఉరఫ "తార్లోలా" ఈకుట్రలో ముఖ్యుడు ఆయన కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు.

డార్జిలింగ్‌లోని టిబెటన్ శరణార్థిగ్యాలో లెండప్ అనేవ్యక్తికి చెందిన బృందం ద్వారా కుట్ర తిరిగినట్టు అరెస్టులవల్ల వెల్లడైనది. ఈ బృందంవారు పేలుడు పదార్థాల ప్రయోగంలో, విధ్వంసక చర్యలలో ఆరితేరినవారు. టిబెటన్ శరణార్థులమని చెప్పుకొంటూ వారు భూటాన్‌లోకి ప్రవేశించారు.

వార్టిటారింగ్, తుంగోలెండింగ్ అనే ఇనను ఈ కుట్రదారుల ముఠాలోచేర్చారని "తార్లోలా" అధికారులకు తెలిపాడు. ఈ నెల 4న భూటాన్ రాజుగా వాంగ్‌చుక్

( మిగతా 2 వ పేజీలో )

## రాష్ట్రపతి వి. వి. గిరికి భూటాన్‌లో స్వాగతం

తింపు (భూటాన్), జూన్ 1

భూటాన్‌రాజు జిగ్మి సింఘివాంగ్‌చుక్ పట్టాభిషేకోత్సవానికి హాజరయ్యే నిమిత్తం రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడిక్కడికి రాగా భూటాన్ ప్రభుత్వం మనంగా స్వాగతం చెప్పింది.

శ్రీమతి సరస్వతీగిరి, కేంద్ర సమాజాల మంత్రి శ్రీ గుజ్రాల్ కూడా వచ్చారు.

ఇదే రోజు బంగ్లాదేశ్ అధ్యక్షుడు షహ మదుల్లా కూడా ఇక్కడికి వచ్చారు.

## వారంలోగా జిల్లా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు

### మూడు జిల్లాలను ప్రస్తుతం మినహాయించ నున్నట్లు వి. వెంకటనారాయణ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 1

రాష్ట్రంలో నిజామాబాద్, విశాఖపట్టణం, శ్రీకాకుళంజిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాలలోనూ జూన్ మొదటి వారంలో కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చించారు. జూన్ 2న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఢిల్లీకివచ్చినప్పుడు ప్రధానితో ఈ విషయమై చర్చించి అభ్యర్థుల జాబితాను నిర్ణయిస్తారు.

ఇటీవల రాష్ట్రంలో విధానసభకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ, విధాన పరిషత్తు రాజ్యసభలకు జరిగిన ఎన్నికల్లోనూ, కాంగ్రెస్‌కు విజయం లభింప చేయగల్గినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకట నారాయణను అభినందించారు.

వర్గం నుండి ఎన్నిక జరపవలసిన 10 స్థానాలలోనూ, 8 స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేస్తుంది.

ఈ పోటీకి ఎంపిక చేయనున్న అభ్యర్థుల విషయమై రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చించారు. జూన్ 2న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఢిల్లీకివచ్చినప్పుడు ప్రధానితో ఈ విషయమై చర్చించి అభ్యర్థుల జాబితాను నిర్ణయిస్తారు.

ఇటీవల రాష్ట్రంలో విధానసభకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ, విధాన పరిషత్తు రాజ్యసభలకు జరిగిన ఎన్నికల్లోనూ, కాంగ్రెస్‌కు విజయం లభింప చేయగల్గినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకట నారాయణను అభినందించారు.

## పౌరులకు మనవి, గమనిక

ఇంతకాలంనుండి న్యూస్‌ప్రింట్ ధర రకరకాలుగా పెరిగింపబడి, ఇటీవలే పెరుగుతున్నదనీ, పాఠకులకు తెలుసును. ఇతర ముడిపదార్థాల ధరలు ప్రత్యేకించి అట్టముక్కల ధరలు ప్రమాణాలకు పెరుగుతున్నాయి. కార్మికుల నిర్వహణ ఖర్చులు కూడా రాను రాను దుర్భరస్థితికి చేరుకుంటున్నాయి.

ఫలితంగా "ఆంధ్రభూమి" విడి ప్రతి ధరకూ, చందా ధరలకూ యథాతథంగా ఉండడం అసాధ్యమైనది. అందువలన, తప్పనిసరిగా 'ఆంధ్రభూమి' విడి ప్రతి ధరకూ, చందారేట్లకూ పెంచవలసివచ్చింది. కాబట్టి ఇక నుండి ఆంధ్రభూమి చందారేట్లు ఈ క్రింది విధంగా ఉంటాయి.

అమ్మకపు ధర

అన్ని రోజులలో (ఆదివారాలతోసహా) 18 పైసలు

చందా రేట్లు

| | స్థానిక ఏజంటు ద్వారా | పోస్ట్ ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| | రు. పై. | రు. పై. | రు. పై. |
| ఒక నెలకు | 5-40 | 6-00 | 6-60 |
| మూడు నెలలకు | 16-20 | 18-00 | 19-80 |
| అర్ధ సంవత్సరానికి | 32-40 | 36-00 | 39-60 |
| సంవత్సరానికి | 64-80 | 72-00 | 79-20 |

ప్రస్తుత చందాలు మార్చు నేటినుండిన రేటు కనుగుణంగా సరిచేయబడును.

సర్క్యులేషన్ మేనేజర్

## నగరంలో తవుడు నూనె ఫ్యాక్టరీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1

రాష్ట్ర సత్వర పారిశ్రామికాభివృద్ధి సాధనకు కృషి చేయాలనేదే ప్రభుత్వ కృత నిశ్చయమని ముఖ్యమంత్రి వెంగళరావు నేడు పునరుద్ఘాటించారు.

తవుడునుండి నూనె ఉత్పత్తి చేసేందుకు ఇక్కడ మీర్‌ఆలంట్యాంక్‌రోడ్డులో ఏర్పాటు చేసిన 'సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్'కు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ, సబ్సిడీ అభివృద్ధికరంగాకల వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

'బింజుసారియా సూపర్‌ఫుడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ సంస్థ ఆ ఫ్యాక్టరీ నెలకొల్పింది రోజుకురికిఉన్నులతవుడునుండినూనెఉత్పత్తి చేస్తారు. సులభంగా మరి 20 శాతం మేర ఉత్పత్తి పెంచించవచ్చు.

## గోధుమ సేకరణపై ప్రధాని వివరణ

చండీగఢ్, జూన్ 1 (పి.టి.ఐ.)

వ్యాపారులద్వారా గోధుమ సేకరణ కార్యక్రమం విఫలమైతే గోధుమసేకరణకు ప్రభుత్వం ఇతర పద్ధతులు అవలంబించవలసి ఉంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

"మేం గోధుమను సేకరించాలి. సేకరణ కోసం రూపొందించిన నూతన విధానం సరిగా పనిచేసే లా చూడటం రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం" అని ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

శ్రీమతి ఇందిర సిమ్లాకు వెళుతూ ఇక్కడ కొద్దిసేపు ఆగారు.

భారతదేశం అణుశక్తిని కేవలం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగిస్తుందని తాను పదే పదే ఇస్తున్న హామీల వల్ల భవిష్యత్తులో భారతదేశం భద్రతకు హాని కలుగదా అని ఒక విలేకరి ప్రశ్నించగా తామలా భావించడంలేదని శ్రీమతి ఇందిర అన్నారు.

భవిష్యత్తును గురించి మీరు ఏ విషయమైనా ఎలా చెప్పగలరు? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ భవిష్యత్తును చూడగలిగినంతవరకు చెప్పగలమని ఆమె అన్నారు.

"అణుబాంబులవల్ల ప్రయోజనం లేదని నేను ఎల్లప్పుడు చెప్తూనే వచ్చాను"అని ఆమె పేర్కొన్నారు.

భారత అణుపరీక్షవల్ల పాకిస్తాన్‌తో మామూలు సంబంధాల స్థాపనకు విఘాతం కల్గినదా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్తూ అలా గనితాను భావించడం లేదని శ్రీమతి ఇందిర అన్నారు.

"ఈ పరీక్ష పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఉద్దేశించినదికాదు. దీనిపై నేను, విదేశాంగ మంత్రి కూడా పాకిస్తాన్‌కు హామీఇచ్చాం" అని ఆమె అన్నారు.

## ఆకాశవాణి ఇంజనీరింగ్ ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూన్ 1 (పి.టి.ఐ)

ఆకాశవాణి నాన్‌గెజిటెడ్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు అధికారులు తమ కోర్కెలను అంగీకరించక పోవడంపట్ల నిరసనగా నేడు జీతాలు తీసుకోలేదు. సర్లబ్బాట్జీలు ధరించారు.

## అగ్నిప్రమాదంలో ఒకరి మృతి

హైదరాబాద్, జూన్, 1 (పి. టి. ఐ)

గుంటూరుజిల్లా కుంకలగుంట గ్రామంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 2కి ఇళ్ళు దగ్ధమైనాయి. ఒక వ్యక్తి మృతి చెందారు.

## సికిందరాబాద్ కుట్రకేసు :

# విప్లవ రచయితల విడుదలకై బెయిలు దరఖాస్తులు దాఖలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1

"సికిందరాబాద్ కుట్రకేసు"గా ప్రచారంలోకి వచ్చిన కేసు సందర్భంగా 11 మంది నిందితులను పదవ నగర మేజిస్ట్రేట్ శ్రీ ఎం. రాజయ్యముందు నేడు హాజరు పరిచారు.

నిందితులలో అదేసంఖ్యాపరులు విప్లవ రచయితలు. ప్రభుత్వంపై యుద్ధం జరపడానికి కుట్ర పన్నారని, సాయుధ పోరాటం జరపాలని ప్రజలను రెచ్చగొడుతున్నారని వారిపై నేరారోపణ చేశారు.

ఇతర కేసుల సందర్భంగా ప్రస్తుతం జైళ్ళలో ఉన్న కొందరు నక్సలైట్ నాయకులు, పరారీలో ఉన్న పరిజొందరు నక్సలైట్ నాయకులు కూడా యీ కేసులో నిందితులు.

విప్లవ రచయిత, 'సృజన పత్రిక సంపాదకుడు వరంగల్ సి. కె. ఎం. కళాశాలలో అధ్యాపకుడు శ్రీ పెంట్యాల వరవరరావు, చరబండరాజు గా పరిచితులైన విప్లవ రచయిత శ్రీ ఎం. భాస్కరరెడ్డి 'పిలుపు' వార పత్రిక ప్రచురణకర్త విప్లవ రచయిత శ్రీ ఎం.టి ఖాన, 'పిలుపు' వారపత్రిక సంపాదకుడు శ్రీ ఎం. రంగనాథం తిరుపతి గోవిందరాజు కళాశాలలో అధ్యాపకుడు, విప్లవ రచయితల సంఘం కార్యదర్శి శ్రీ టి. మధుసూధనరావు, భారత చైనా మైత్రి సంఘం ఖమ్మంశాఖ కార్యదర్శి శ్రీ కోటేశ్వరరావు, శ్రీయుతులు ప్రవీర, వి. నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, బి. వెంకయ్య ఎన్. శివప్రసాద్—వీరిని నేడు కోర్టులో హాజరు పరచారు.

గట్టి రాపలాతో నిందితులను కోర్టుకు తీసుకు వచ్చారు. విప్లవం వర్ధిల్లాలి. విప్లవం కుట్రకాదు. సాయుధ పోరాటం ఏకైక మార్గం. అంటూ వారు నినాదాలు చేశారు నిందితుల బంధువులు అనేక మంది కోర్టుకు వచ్చారు.

నిందితుల బంధువులు అనేకమందిదూర ప్రాంతాలనుండి వచ్చారని, వారు నిందితులను కలుసుకోవడానికి అనుతించాలని న్యాయవాది శ్రీ సి. వెంకటకృష్ణ మేజిస్ట్రేట్‌ను కోరుతూ దరఖాస్తు దాఖలు చేశారు. మేజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు.

నిదితులను బెయిలుపై విడుదల చేయాలని కోపతూన్యాయవాదులు శ్రీ రావిసుబ్బా

(మిగతా 2వ పేజీలో)

## న్యూస్‌ప్రింట్ సరఫరాకు కెనడాతో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్, 1 (పి.టి.ఐ)

వచ్చే అక్టోబర్ 1976 మార్చిమధ్య కాలంలో 18 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ భారతదేశానికి సరఫరా చేయడానికి కెనడాకు చెందిన ఒక సంస్థ అంగీకరించింది 40 లక్షల కెనడియన్ డాలర్ల విలువగల ఈ న్యూస్‌ప్రింట్ ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ద్వారా దిగుమతి అవుతుంది.

## గుడ్స్ ట్రెయిన్ పట్టాలు తప్పిన సంఘటన

మధురై, జూన్ 1 (పి.టి.ఐ)

ఇక్కడికి 100కిలోమీటర్ల దూరంలోని కోవిల్‌పట్టి—నల్లిసేవన్లమధ్య నేడు పగలు 11 గంటలకు టుటికారన్‌నుండి వస్తున్న గుడ్స్ ట్రెయిన్‌లోని 20 వేగన్లు పట్టాలు తప్పినవి.

ట్రెయిన్ రాకపోకలకు అవరోధం ఏర్పడినది.

THE COLLEGE OF BUSINESS MANAGEMENT
Recognised & Affiliated to
The Institute of Business Management (India).
CHIKKADPALLY, HYDERABAD - 500020 (A.P.) PHONE : 61570

Admissions are going on for limited seats for the following courses :-
(a) GRADUATESHIP ; A.M.I.B.M. (India), Part A & B. (b) DIPLOMA : A.I.B.M. (India)
ADMISSION QUALIFICATIONS : Any degree for course (a) and S.S.L.C. or its equivalent for course (b).
STUDENTS FROM ALL OVER INDIA AND ABROAD ARE ON ROLLS.
SPECIAL FEATURES : Qualified/Experienced - Staff • Up - to - date Library • Modern methods of Teaching • Hostel for outsiders.
DETAILED PROSPECTUS : RUPEES FOUR BY MONEY ORDER.
PRINCIPAL

ADMISSION - NOTICE FOR
GOVT. OF INDIA & UNION STATES —
RECOGNISED DIPLOMAS & DEGREES.
The College offers excellent opportunity to qualify as an Engineer
BOYS & GIRLS • BY POST & IN-PERSON • EMPLOYED & UNEMPLOYED.
NOTE : Students should note that in whole of India this College is the only Approved Examination Centre and is also Recognised and Affiliated to the Institution of Automotive Engineers and the Institute of Motor Industry (India).
Admissions are going on for limited seats for the following courses :-
1. GRADUATESHIP (B.E.) :- AMIE (I), Studentship, Section 'A' & 'B' in Civil, Mech., Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering.
2. GRADUATESHIP (B.E.) :-Electronics & Telecommunication (AMIETE - India), Section 'A' & 'B'. (The College is having its own up - to - date laboratory for practicals with all modern equipments).
3. GRADUATESHIP (B.E.) :- Aeronautical Engineering, Studentship, Section 'A' & 'B' (All branches).
4. GRADUATESHIP (B.E.) :- Electronics & Radio Engineering (I.E.R.E. - U.K.).
5. GRADUATESHIP (B.E.) :- Marine Engineering (U.K.).
6. GRADUATESHIP (B.E.) :- Production Engineering (U.K.).
7. GRADUATESHIP (B.E.) :- Naval Architect (U.K.).
8. GRADUATESHIP (B.E.) :- Chemical Engineering (AMII. CHEM.E.), Studentship, Section 'A' & 'B'
9. GRADUATESHIP (B.E.) :- Metal Engineering (I.I.M. India).
10. GRADUATESHIP (B.E.) :- Surveyor of The Institute of Surveyor (India).
(ALL THE ABOVE COURSES ARE RECOGNISED BY THE GOVT. OF INDIA AND ALL UNION STATES. AS EQU. TO B.E.OR B.TECH. DEGREE).
11. GRADUATESHIP :- Automobile Engineering (AMIAE), Studentship, Section 'A' & 'B'
12. A.M.I.M.I.(India) :- Diploma Standard in Automobile Engineering. (For courses 11 & 12 this College is having its own workshop for practicals and also approved examination centre).
13. STATE BOARD OF TECHNICAL EDUCATION - A. P. DIPLOMAS :- L.C.E., L.M.E., L.E.E. & L.C.R.E. (Entrance & Final Year).
14. GOVT. OF A. P. DIPLOMAS :- Civil, Mechanical & Electrical.
15. CITY & GUILDS (LONDON) :- Electrical Diploma (L.E.E.).
16. CITY & GUILDS (LONDON) :- Radio & T.V.
17. GOVT. OF INDIA :- Radio Officer's Course. (COP).
18. DIPLOMA COURSES IN REFRIGERATION AND AIR - CONDITIONING.
19. GOVT. OF A. P. :- Agriculture Engineering.
20. DRAUGHTSMANSHIP :- Civil & Mechanical Engineering.
ADMISSION QUALIFICATIONS :-
S.S.C. or H.S.C. or P.U.C. or Inter or B.Sc. or Diploma Holders with any subjects.
అందుబాటులో ఉండే సౌకర్యాలు: విద్యార్థులలో, నిరుద్యోగులైన వారికి, ఉద్యోగులలో ఉన్నవారికి, పిల్లల మీద పనిచేస్తున్న వారికి వీలుగా సాధారణ ఉదయం సాయంకాలం తరగతులు, కార్యాగార శిక్షణ, గ్రంథాలయం, ఆటపాటలు, హాస్టల్ సౌకర్యాలుంటాయి పత్రాల ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా నిత్య నత్యంచే వారికి, కళవల్లో కార్యాగార శిక్షణ పొందే సౌకర్యాలుంటాయి.
STUDENTS FROM ALL OVER INDIA AND ABROAD ARE ON ROLLS.
DETAILED PROSPECTUS : Rupees Five by money order.
ముఖ్యమంత్రి కిరాణాట్రంలో ఒక ప్రాంతి ఆఫీసు కలదు. వారికి మీ చిరునామా వారు విశ్వసించుదారు
THE COLLEGE OF ENGINEERS
CHIKKADPALLI, HYDERABAD-500020. (INDIA). Phone : 61570

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING
మెట్రో ఎంప్లాయ్, డాబా గార్డెన్స్, 110, సరోజినిదేవి రోడ్,
విశాఖపట్నం * సికింద్రాబాద్
ప్రభుత్వంచే గుర్తించబడిన
ఈ దిగువ కోర్సులకు/ ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా/ స్వయముగా శిక్షణపొందుటకు ప్రవేశముకలదు. అప్లికేషన్ ఫారముతోసహా ప్రాస్పెక్టస్ ఖరీదు రు.3/M.O. ద్వారా రు.3-50
1. A. M. I. E. :— స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్) — స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S I. (ఏరునాటికల్):—స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I.I.Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజనీరింగ్) (U. K.)
ఈ పైకోర్సులన్నీ B. E. డిగ్రీకి సమానము.
6. A.M.I.A.E. (ఆటోమొబైల్) :— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. L.C.E., L M.E , L.E.E. & L.E.C.E.:— (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8 A.M.I.M.I. (మోటార్) :— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning
ప్రవేశ అర్హత — మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి యస్‌సి.,
ఇంజనీరింగ్ డిప్లొమా. మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు.
సౌకర్యములు:— లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్‌వసతి.
దూరికలకు, మరియు పర్యాయ్లు తరగతులకు స్కాలర్ షిప్పులు.
ఆఫీసు వేళలు - ప్రిన్సిపాల్,
8 A.M. TO 1 P.M. & B. N. REDDY, B.E. M.I.E.
5 P.M. TO 8 P.M. చీఫ్ ఇంజనీర్ (Retd.)

## పంచాంగం

ఆదివారం, జూన్ 2

స్వస్తిశ్రీ శాంద్రమాన ఆనందనామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల త్రయోదశి రా. తి గం. 1–56 నిఃల వరకు తదుపరి చతుర్దశి స్వాతి సాయంత్రం గం. 5–40 ని ల వరకు తర్వాత విశాఖ, వర్జ్యం ప్రాతి గం. 11–32 నిఃల నుండి గం. 12–32 నిఃల వరకు.

దినమంతయు సర్వ సాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు శుభకార్యాలు, సంబంధ విషయములకూ బహిరంగ సభలకూ శుభము,

వ్యాపార రంగం:– వెండి బంగారములు స్టాకులు షేర్ల ధర హెచ్చును. నూనెలు నూనెగింజలు, ప్రత్తి, జనపనార యదాతథముగా నుండును

# ఆంధ్రభూమి

ఆదివారం, జూన్ 2

## గోధుమ సేకరణ పథ

చండీగఢ్‌లో విలేకరులతో మాటాడుతూ ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీ యిలా అన్నారు:– "ప్రయివేటు రంగం వ్యాపారుల ద్వారా గోధుమ ప్రొక్యూరుమెంటు విధానం విఫలమైతే ప్రభుత్వం వేరే మార్గాలను అవలంబించవలసి వస్తుంది."

గోధుమ సేకరణ కొత్త పాలసీ విఫలమైందని ప్రధాని పరోక్షంగా అంగీకరించారు:– లేకపోతే అలా బెదిరించవలసిన అవసరంరాదు:– గోధుమ సేకరణ లక్ష్యాలు నెరవేరి తీరాలన్నారు:– కొత్త పాలసీని విజయవంతం చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు బాధ్యతను నిర్వహించాలన్నారు ఇదా సి:– బాధ్యతలనుండి తప్పించుకు జయటపడే చిట్కాలు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుసు:– బహిరంగా ఒక రోజు ముందున ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి లేఖవ్రాస్తూ, ఉత్తర ప్రదేశ్‌ను లోటు రాష్ట్రంగా ప్రకటించాలని కోరింది:– తన కోటా తప్పి గోధుమ సేకరణ మాఫీచేయాలని అడిగింది:– అక్కడ రబీపంట పుష్కలంగా పండింది:– ఎగుమతికి కావలసిన మిగులు గోధుమ అక్కడ ఉంది:– అయినా, సేకరణ విషయంలో తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి బాధ్యత నుండి విముక్తి కోరుతున్నది:– ఆ ఒక్క రాష్ట్రమే కాదు, పంజాబ్, హర్యానా, మధ్య ప్రదేశ్, గుజరాత్‌లలోకూడా రబీపంట బాగా పండింది:– అయితే మార్కెట్లకు గోధుమ రాకడంలేదు:– కొత్త సేకరణ విధానం ఆశించిన ఫలితాలను ఇవ్వడంలేదు:– ఇప్పటికి అతి కష్టం మీద 5 లక్షల టన్నుల గోధుమ సేకరణ మాత్రమే జరిగింది:– కిందటి సంవత్సరం ఇదే సమయంలో ఇంతకంటే నాలుగురెట్లు సేకరించగలిగారు మిగులు రాష్ట్రాలలో సేకరణ బాలా నిరుత్సాహకరంగా ఉన్నది:– లోపం ఎక్కడుందో ప్రభుత్వానికి తెలియడంలేదు:– ఎన్నిరకాల ప్రయోగాలుచేస్తున్నా ప్రభుత్వం ఓటమినే చవిచూస్తున్నది:– కిందటి సంవత్సరం గోధుమ టోకు వ్యాపారాన్ని చేపట్టింది:– అందులో చేతులు కాల్చుకుంది:– వ్యాపారాన్ని ప్రయివేటురంగానికి మళ్ళీ ఇచ్చివేసింది:– ఈ సారైనా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వంతో సహకరించవలసిందని ఎంత హెచ్చరించినా ప్రయివేటురంగం మొరాయిస్తున్నది:– భారీ భూస్వాములూ, వ్యాపారులు ఎక్కడికక్కడ సరుకు దాచేస్తున్నారు.

కేంద్ర నిల్వలకోసంప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త పాలసీ ఇలా ఉంది:– మార్కెటునుండి గోధుమ కొనుగోలు చేయడానికి టోకు వ్యాపారులకు లైసెన్సు లిచ్చారు:– వారు కొనుగోలు చేసిన మొత్తంలో సగభాగాన్ని ఆహార కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సమర్పించాలని షరతు:– అయితే, టోకు వ్యాపారులు సరాసరి భూస్వాములనుండి సరుకు రహస్యంగా కొని నిల్వచేస్తున్నారు:– ప్రభుత్వం అరికట్టలేక పోతున్నది:– ఎన్ని రూల్సు ప్రకటించినా వాటన్నిటినీ ప్రయివేటు వ్యాపారులు జయప్రదంగా ధిక్కరిస్తున్నారు ప్రభుత్వం ఇరకాటంలోపడింది ఇదే పరిస్థితికొనసాగితే ప్రభుత్వ నిల్వలకు సరుకు చేకూరదు:– రేషన్ పద్ధతిలో ప్రభుత్వం చేస్తున్న పంపిణీ పతికిలబడే ప్రమాదముంది:– ఆ సంగతి ప్రభుత్వానికి తెలుసును. అందుకే విదేశాలనుండి సుమారు 20 లక్షల టన్నుల గోధుమలు దిగుమతిచేసుకోవడానికి ఏర్పాటు చేసింది:– అయినా రేషన్ పంపిణీకి అవిచాలవు:– కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖలో కొందరు బహుశా అందుకే ప్రభుత్వ పంపిణీ బాధ్యతల్ని తగ్గించుకోవాలనీ, పరిమిత ప్రాంతాలలో మాత్రమే చౌక దుకాణాలద్వారా గోధుమలు విక్రయించాలని సలహాఇస్తున్నారు:– ప్రభుత్వ విధాన వైఫల్యాల ద్వారా అయోమయం ఏర్పడి ఉత్తర భారతం మార్కెట్లలో గోధుమ ధర రెట్టింపు పెరిగింది దక్షిణ రాష్ట్రాలలో మార్కెట్ల నుండి పూర్తిగా అదృశ్యమైనది గోధుమ ధర పెరగడంతో మార్కెట్లో తక్కిన ఆహార వస్తువుల ధరలన్నీ అదేక్రమంలో పెరిగాయి:– వంటనూనెలు, పప్పు దినుసులు, నూనెగింజలు వెల్లం ఇత్యాది వస్తువులన్నీ అపురూపమై కూర్చున్నాయి:– బహిరంగ మార్కెట్లో గోధుమ ధర క్వింటాల్ ఒక్కంటికి 150 రూపాయలు మించరాదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్‌గారు ఒక ఫర్మానా జారీచేశారు. అయితే వ్యాపారులు మాత్రం దాన్ని తుడిచి అవతలపారేశారు ఏంజెయ్యాలో తోచక అహమదుగారు దిక్కులు చూస్తున్నారు.

మొత్తం మీద గోధుమ సేకరణ ప్రభుత్వానికి సాధ్యం కావడంలేదు:– ప్రతి ప్రయోగమూ విఫలమవుతుంది:– కేంద్రంతో రాష్ట్రాలు సహకరించడంలేదు:– ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో మిగులు గోధుమలు లేనేలేవని చెప్పేసింది:– కేంద్ర వ్యవసాయ మంత్రాంగం పొరపాటు తర్వాత పొరపాటు చేస్తూ ఎటోపోతున్నది:– జాతీయార్థిక వ్యవస్థలో గోధుమ ధర బియ్యం ధర, వాటి మిగులు లోట్లూ కీలకపాత్ర వహిస్తాయని అందరికీ తెలుసు:– అవకతవక ఆహార విధానం ప్రజా సామాన్య వేదనలను మరింత ఎక్కువ చేస్తున్నది:– ప్రజల అవసరాలకు చాలినంత ఆహార ధాన్యాలు దేశంలో ఉన్నాయి:– అయితే భారీ భూస్వాములూ, వర్తక వ్యాపారులూ వాటిని దాచేసి కృతకమైన కొరత సృష్టిస్తున్నారు:– అక్రమ నిలువల్ని బయటికి తెప్పించే శక్తి ప్రభుత్వానికిలేదు:– తెప్పించాలనే సంకల్పంకూడా లేదు:– అందరూకలిసి నిస్సహాయులైన ప్రజలను దగాచేస్తున్నారు.

# సమైక్యజయప్రదమైనట్టు డాంగే వాదన

న్యూఢిల్లీ, జూన్ 1 (పిటిఐ)

రైల్వే సిబ్బంది సమ్మె విజయం సాధించిందని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే అన్నారు.

17 లక్షల మంది రైల్వే ఉద్యోగుల సర్వత్రగల ఐక్యత తమ్మెవల్ల ప్రస్ఫుటమయిందనీ, రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సమితి కోర్కెలు ఎనిమిదింటిలో ఆరు కోర్కెలను పూర్తిగా అంగీకరించారనీ, మిగతా రెండుకోర్కెలు ప్రభుత్వ రంగ సంస్థలతో సమాన ప్రతిపత్తి, బోనస్ – కూడా క్రమంగా అంగీకరింపబడతాయనీ శ్రీ డాంగే ఇక్కడ ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రకటించారు.

దేశంలో వేతనాలను క్రమబద్ధం చేయాలని అటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి ఇటు ప్రభుత్వమూ ఉభయులూ రైల్వే సమ్మె కారణంగానే నిర్ణయం గైకొన్నారనీ శ్రీ డాంగే చెప్పారు.

సమ్మె చేసిన వారిలో పది వేల మందిని బర్తరఫ్ చేసారు పరవా లేదు. తిరిగివారిని ఉద్యోగంలో తీసుకునే వరకు వారి పోషణ భారాన్ని ప్రస్తుతం ఉద్యోగంలోఉన్నవారు భరిస్తారు. బర్తరఫ్ చేసిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోక తప్పదు.

జాతీయ సమన్వయ సమితిని విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఈ సమ్మె సాధించిన విజయాలలో ఇది మరొకటి.

బోనస్ చెల్లింపు అంటే పన్నెండు నెలలు పనిచేస్తే పదమూడు నెలల వేతనం చెల్లించడమనేది సర్వసాధారణమయిన విషయంగా దేశమంతటా అమలు జరుగడానికి ఇంకా ఆర్డి కాలంపట్టదు అని డాంగే అన్నారు.

మీ దృష్టిలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వవర్గ స్వభావం ఏమిటని ఒక విలేకరి ప్రశ్నించగా ఇది జాతీయ ప్రభుత్వమని ఆయన సమాధానమిచ్చారు.

మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల ముప్పు అనేది ఊహాజనితమైనది కాదనీ, హిట్లరు గురించి ముందు ఎంత హెచ్చరించినా ఆయన అధికారాన్ని హస్తగతం చేసుకున్న తర్వాతనే ఇతరులు ముప్పును గ్రహించారనీ అంతకుముందు అది ఊహాజనితమైన భయమనీ దాదా ముంది అన్నారని డాంగే పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో అంతో ఇంతో మంచి పని చేస్తున్న బహుగుణ ప్రభుత్వాన్ని కూలద్రోయాలని బి.కె.డి. స్వతంత్ర పార్టీ జనసంఘం మొదలగు మితవాద పక్షాలయత్నిస్తున్నాయనీ కాని కమ్యూనిస్టులు ఈ ఆటను సాగనివ్వరని ఆయన అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వాలను కూలద్రోయ రంగానీ, ఇందిరాగాంధీని గద్దెదింపడం గానీ రైల్వే సమ్మె లక్ష్యం కాదనీ అస్తవ్యస్త వేతన విధానాన్ని నిర్మూలించి ప్రస్తుత పారిశ్రామిక సమాజానికి అనుగుణమైన వేతన విధానాన్ని సాధించడమే ఈ సమ్మె లక్ష్యమని ఆయన అన్నారు.

## సికింద్రాబాదు కుట్రకేసు

(1వ పేజీ తరువాయి)

రావు సి. వెంకటకృష్ణ దరఖాస్తులు జారులు వేసారు.

శ్రీ టి. మధుసూదనరావును బెయిలుపై విడుదల చేయాలని కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తును నేడుపరిశీలనకు స్వీకరించారు ఇతర దరఖాస్తులను జూలై 10వ తేదీన పరిశీలనకు స్వీకరిస్తారు.

వరపతి కల వ్యక్తి శ్రీ మధుసూదన రావును మానవతా దృక్పథంతో విడుదల చేయాలని ఆయన భార్య ఆయనకోగయని కుమార్తె ప్రమాదంలో మరణించిందని న్యాయవాది సుబ్బారావు వాదించారు.

ఎస్. బి. ఆర్‌లో ప్రస్తావించిన 82 సంఘటనలలోను దరఖాస్తుదారు ప్రస్తావన లేదని, జెనిన్. మావో, ఇతర విప్లవ జాయకుల రచనలను, బోధనలను విప్లవ రచయితలు ప్రచారం చేస్తున్నారని వారి సంఘాన్ని ప్రభుత్వం నిషేధించ లేదని వారు చేసేపనిని దేనిని రహస్యంగా చేయడం లేదు కాబట్టి కుట్రపన్నే ప్రసక్తే లేదని కూడా ఆయన వాదించారు.

ఒక వ్యక్తిని తంపడం విప్లవానికి దోహదం చేయదని నక్సలైట్లు నిర్ణయానికి వచ్చారని, ఆ మేరకు బహిరంగ ప్రకటనలు చేసారని కూడా ఆయన చెప్పారు. కొన్ని షరతులపై ముద్దాయిని విడుదల చేయాలని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేసారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సత్యనారాయణరాజు బెయిలు దరఖాస్తును వ్యతిరేకించారు. సత్ప్రవర్తన కలిగి 'ఉండాలని విద్యార్థులకు బోధించ వలసిన వ్యక్తి (నిందితుడు) ప్రభుత్వంపై పోరాటం సాగించాలని వారిని రెచ్చగొడుతున్నాడని ఆయన అన్నారు. విప్లవ రచయితల సంఘం తీర్మానాలు కొన్నింటిని సంఘం మానిఫెస్టోలోకొన్ని భాగాలను ఆయన కోర్టుకు చదివి వినిపించారు.

నిందితుడు హింసాకాండ విప్లవపంథా ద్వారా అధికారం హస్తగతం చేసుకోవడం అనే సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆనేక కూలింగలను ఉదహరిస్తూ బెయిల్ దరఖాస్తును ఆయన వ్యతిరేకించారు.

జైలులో "సి" క్లాస్ ఖైదీలందరూ తాము ఉంటున్న చోటుకు వస్తున్నారని, అందువల్ల తమకు ప్రత్యేకంగా ఒక భాగాన్ని కేటాయించాలని శ్రీ ఎం. టి. ఖాన్ మేజిస్ట్రేట్‌కు విజ్ఞప్తి చేసారు.

## భారత్-పాక్ చర్చలు

(1వ పేజీ తరువాయి)

రం యుద్ధఖైదీల విడుదల ప్రారంభమై కొనసాగుతుండగా కమ్యూనికేషన్ల పునరుద్ధరణ పై చర్చలకు మరోసారి ఇండియా కోరింది.

చర్చలు జరగడానికి ముందు 195 మంది యుద్ధనేరస్థులతోసహా యుద్ధఖైదీలందరూ స్వదేశానికి తిరిగి రావాలని పాకిస్తాన్ వాదించింది.

గత ఏప్రిల్ 9నాటి త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం, కమ్యూనికేషన్లు, ప్రయాణ సౌకర్యాల పునరుద్ధరణ గురించి చర్చించవలసి ఉన్నది.

అణ్వస్త్ర సాధనం పరీక్ష "విచ్ఛిన్న కరళక్తి" అనీ, "ఒక రూపంలో ఒత్తిడికి సాధనం" అనీ పాకిస్తాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అన్నట్టు ఇస్లామాబాద్ నుండి ఎ.ఎన్.పి. వార్తాసంస్థ తెలుపుతున్నది.

పాకిస్తాన్ భద్రతకు, రక్షణకు హామీ చేకూరిన తర్వాతనే చర్చలు సాధ్యపడగలవని పాక్ అధికారులు అన్నట్టు ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

భారతదేశంతో స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకోవాలనే ఆసక్తి పాకిస్తాన్‌కు ఉన్నదా అనేదే సందేహాస్పదంగా ఉన్నదనీ, అణ్వస్త్ర సంబంధాల పునరుద్ధరణను వాయిదావేయడానికి ఏదో ఒక సాకును పాకిస్తాన్ వెతుకుతున్నదనీ భారతఅధికార వర్గాలవారు అన్నారు.

## స్వయంపోషకత్వ సాధనకై తక్షణ చర్యలపై పరిశీలన

### ప్లానింగ్ కమిషన్ సమావేశం మూడవ వారంలో జరుగగలదని మోహన్‌ధారియా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1

ముమ్ముందు తీసుకోవలసిన వివిధఆర్థిక చర్యల గురించి పరిశీలించడానికి ప్లానింగ్ కమిషన్ పూర్తి సమావేశం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన ఈనెల మూడవ వారంలో జరుగగలదని ఆర్థిక ప్లానింగ్ శాఖ మంత్రులు ఈవిషయంపై శ్వేత పత్రాన్ని సిద్ధపరుస్తున్నారని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ మోహన్‌ధారియా ఇవాళ ఇక్కడ పత్రికావిలేకరులు గోష్ఠిలో ప్రకటించారు.

ప్రణాళిక వ్యవస్థలో సంకల్పించిన కర్ అభివృద్ధి లేటును సాధించడానికి వివిధ రంగాలలో ఆర్థిక నియంత్రణలు కొన్ని ప్రవేశపెట్టడం అవసరమని ప్రణాళిక మార్పుకానిదేం కాదని శ్రీ ధారియా అన్నారు.

పేదరికం నిర్మూలన, స్వయంపోషక స్థితి ఈ రెండు లక్ష్యాలూ సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో సమాలోచనలఅనంతరం ప్లానింగ్ కమిషన్ కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలకు రాగలదని కూడా కేంద్ర ప్లానింగ్ మంత్రి అన్నారు.

అణుశక్తి పరీక్ష దానిమీద విశేషాలాభ్యాల ద్వారా స్వయం పోషకత్వ సాధన కృషికి ప్రాధాన్యం తప్పిపోదని ఆయన అన్నారు.

ఇంకా పూర్తి కాకుండా మిగిలిఉన్న ప్రాజెక్టులను జాతీయ ప్రాధాన్యతను బట్టి త్వరలో పూర్తిచేయడంతోపాటు ఇదివరకే కల్పించిన ఉత్పాదక స్రోతస్సుల్ని సంపూర్ణంగా వినియోగించడంపట్ల ప్రభుత్వం తక్షణం శ్రద్ధ వహించగలదని ఆయన అన్నారు.

సంతృప్తవానికి ఎకరానికి 2 టన్నుల పంట తీయడానికి జాతీయోద్యమం ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అప్పుడు ఏడాదికి 12కోట్లఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగలదని ప్లానింగ్ మంత్రి అన్నారు.

ఇప్పుడు అమలులో ఉన్న జనతాప్రణాళిక మొదటి సంవత్సరంలో ఉక్కు, విద్యుత్, రవాణా, ఇరిగేషన్, వ్యవసాయ రంగాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

## నగరంలో నేడు

పోలీసుగోలోని శ్రీ వెంకటేశ్వర మహాదేవ ఆలయాన్ని ప్రముఖ వ్యక్తులు సందర్శిస్తారు శ్రీ కేంగి వెంకటరామయ్య ఉదయం 9 గంటలకు సందర్శిస్తారు. దేవస్థాన కమిటి వారు పూర్ణకుంభంతో స్వాగతమివ్వడానికి ఏర్పాట్లు చేశారు

•

వైదిక బజార్‌లోని 17–1–4/2 నెంబర్ గల ఇందిలో ఉదయం 8 గంటలకు వైదిక ధర్మప్రచార్ సమితి సత్సంగము జరుగుతుంది.

•

సికింద్రాబాద్ కళ్యాణపురిలో గల కాశాబాసుకోట కళ్యాణనిలయంలో ఉదయం 10 గంటలనుండి గణపతి హోమం జరుగుతుంది.

•

సికిందరాబాద్‌లోని పెంబర్ గాట్టు రోడ్డులోని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం భవనమున ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం, 88వ ఉత్సవం తుంగి పుష్పార్చనలతో అర్చన.

## ఆంధ్రప్రాంతానికి భారీమెత్తున తెలంగాణా సిబ్బంది బదిలీలు

### ఉద్యోగుల సంఘాల సమాఖ్య నిరసన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1

తెలంగాణా ప్రాంతానికి వెంటిన ఉద్యోగులను మహాప్రస్థానంగా ఆంధ్ర ప్రాంతానికి బదిలీచేయడంపట్ల తెలంగాణా సిబ్బంది సంఘాల సమాఖ్య తమ తీవ్ర నిరసన తెలియజేసింది. ఈ రకమైన బదిలీల ద్వారా రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ పట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని సమాఖ్య ప్రకటనలో పేర్కొన్నది.

ప్రభుత్వం గైకొన్న ఈ చర్యవల్ల తెలంగాణా సిబ్బందిలో తీవ్రమైన అలజడి బయల్దేరిందని వెంటనే బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించు కోవాలని ప్రకటనలో సమాఖ్య కోరింది.

## సెటిల్‌మెంటు శాఖలో సీనియర్ ప్యూన్ లంజాబిత్తా

### సెలక్షన్ గ్రేడుల మంజూరు దృష్ట్యా సరిదిద్దాలని అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 1

నగరంలోని సెటిల్‌మెంట్ శాఖ డైరెక్టర్ కార్యాలయంలోని సీనియర్ బంట్రోతులకు సెలక్షన్ గ్రేడులు మంజూరు చేసిన సందర్భంగా కామన్‌గ్రేడ్ ప్యూజీల జాబితా ప్రకారం సెలక్షన్ గ్రేడులు ఇవ్వాలని గత అక్టోబరులో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికి మరో జాబితాలో ఈ జాబితాను కలగపులగం చేశారనీ, దానిని సరిదిద్ది సీనియర్లకు సెలక్షన్ గ్రేడులు ఇవ్వాలనీ నాల్గవ తరగతి సిబ్బంది సంఘం కోరింది.

## భూటాన్ రాజును హత్య చేయడానికి కుట్ర

(1వ పేజీ తరువాయి)

పట్టాభిషేకం జరగనున్న జిగ్మీ వాంగ్‌ను తగులబెడితే లక్ష రూపాయలు కొట్టం, కుటుంబానికి సహాయం వాగ్దానం చేశారనికూడ "తార్తోలా" చెప్పుకొన్నారు. థింపూలోని సచివాలయ భవనంద్వారం ఉదాంతాన్ని ఉదహరిస్తూ, ఈ దహనకాండ సులువేనని "తార్తోలా"కు కుట్రదారులు నచ్చ చెప్పారు.

కుట్రదారులపేరెంట్సుభూటాన్‌లోని పరిస్థితులను, రాజు రాకపోకలను చాలాకాలంగా గమనిస్తూ వచ్చారనీ 1972 తర్వాత వారి కార్యకలాపాలు పెరిగినవని దర్బారుప్రజలపుతున్న అధికారులకు "తార్తోలా" చెప్పాడు.

భూటాన్ రాజును హత్య చేయడానికై యాంగ్‌కి అనే టిబెటన్ మహిళ తండ్రితో కుట్రదారులు ఏర్పాటు చేసుకొన్నారు.

అరెస్టుల సంగతి తెలియడంతోనే యాంగ్‌కి, ఆమె తండ్రి ఇండియాకు తప్పించుకుపోయారు. వారిని అప్పగించవలసిందని భూటాన్ భారత ప్రభుత్వాన్ని కోరినది.

హత్య, గృహ దహనాలకు వ్యక్తులను నియోగిస్తూ ఏర్పాట్లకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు బయటపడినవి.

కుట్రల విషయం వెల్లడయ్యేసరికే బైనా దౌత్యాధికారితోసహా విదేశీ అతిథుల రాక ప్రారంభమైనది.

భారత రాష్ట్రపతి నేడిక్కడికి చేరుకొన్నారు.

## గీతాభవన్‌లో బి. శ్రీధర్ ప్రసంగం

సికిందరాబాద్, జూన్ 1

జీవన సంస్కారసమితి కన్వీనర్ శ్రీ బి. శ్రీధర్ "భగవద్గీతలో సోషలిస్టు దృక్పథం" అనే అంశంపై జూన్ 2, 3 తేదీలలో సాయంత్రం 6–30 నుండి 8 గంటలవరకు సికిందరాబాద్‌లోని గీతాభవన్‌లో ఉపన్యసిస్తారు.

రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జూన్ 1న రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయ్ సమక్షంలో జస్టిస్ ఎన్. ఓబుల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం.

## హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఎన్. ఓబుల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1

రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ ఎన్. ఓబులరెడ్డి నేడు రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.

నేటి ఉదయం 8–35 గంటలకు జరిగిన ఈప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కార్మిక మంత్రి శ్రీ ఎస్. లక్ష్మణదాస్, రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావు, పర్యటక వ్యవహారాల మంత్రి డాక్టర్ సి. హెచ్. దేవానందరావు, విధానపరిషత్ చైర్మన్ శ్రీ తోట రామస్వామి, విధానసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ సయ్యద్ రహమత్‌అలీ, వివిధ శాసనసభ్యులు, హైకోర్టు జడ్జీలు, ప్రభుత్వ అధికారులు, పలువురు జనంనగరాల ప్రముఖులు హాజరైనారు.

చీఫ్ జస్టిస్‌గా పదవీ విరమణ చేస్తున్న శ్రీ గోపాలరావు ఎక్బోటే, సీనియర్ న్యాయవాదులు పలువురుకూడా ఈ ఉత్సవానికి హాజరైనారు.

ప్రమాణస్వీకారానికిముందుగా హైకోర్టు రిజిస్ట్రార్ శ్రీ కె. వెంకటేశ్వరరావు ఇంగ్లీషు నందించిన రాష్ట్రపతి ఉత్తర్వును చదివి వినిపించారు. ప్రమాణ స్వీకారం కాగానే ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఇతర మంత్రులు తదితరులు శ్రీ ఓబుల్ రెడ్డిని అభినందించారు.

# అభివృద్ధి పథకాలతోసహా అణుశక్తి పరీక్షలు

### అభిప్రాయవేదిక చర్చాగోష్ఠిలో వి.బి.రాజు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1

నిన్న ఇక్కడ ఎగ్జిబిషన్ క్లబ్బులో "ప్రజాభిప్రాయవేదిక" ఆధ్వర్యంలో జరిగిన చర్చాగోష్ఠిలో ఒక రాజకీయవాది ఇద్దరు భౌతిక శాస్త్రవేత్తలు భారతదేశం అణుశక్తి పరీక్ష జరిపినందుకు తమహర్షం ప్రకటించారు.

అణుశక్తి పరీక్ష రాజకీయ పరిణామాలు గురించి పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ మొదట విమర్శనాధోరణిలో వ్యాఖ్యానించిన జపాన్, కెనడా, స్విట్జర్లాండ్ వంటి దేశాలు తర్వాత ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీఅణుశక్తినిశాంతియుత అభివృద్ధి ప్రయోజనాలకోసం మాత్రం ఉపయోగించగలమని ప్రకటించిన తర్వాత తమ వైఖరిని మార్చుకొన్నాయని శ్రీ రాజు అన్నారు.

భారతదేశం అణుశక్తిని అభివృద్ధి కోసం మాత్రమే ప్రయత్నిస్తున్నదని విషయం రహస్యమేమీ కాదని స్వర్గీయ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకోసం మాత్రమే వినియోగిస్తామని 25 సంవత్సరాలక్రితం అణుశక్తి పరిశోధనా కేంద్రానికి శంకుస్థాపనచేస్తూ స్పష్టం చేశారని ఆయన గుర్తుచేశారు.

అణుశక్తి తమ సొత్తుమాత్రమే అని ఏదేశమూ అనుకోవడానికి వీల్లేదని ఆయన అన్నారు.

ప్రధాని హోమీ ఎంను శంకిస్తే అగ్రరాజ్యాలు చెప్పునట్టుగా యుద్ధాలలో అణుశక్తిని నిజంగానే ఉపయోగించరని హోమీ ఏముందని ఆయన ప్రశ్నించారు.

పేదరికాన్ని నిర్మూలించడానికి చేపట్టిన పథకాలు అణుశక్తి అభివృద్ధి కార్యక్రమం రెండూ సాగించే హక్కు భారతదేశానికి ఉందని ఆయన అన్నారు. భారతదేశం సాధించిన విజయానికి ఏఅగ్రరాజ్యం కూడా పక్షపాతరహిత వ్యాఖ్యానం చేయని విషయం గమనించాలని కూడా ఆయన అన్నారు.

రక్షణశాఖ మాజీ సెక్రెటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డి అధ్యక్షోపన్యాసంచేస్తూ భారతదేశం చేసిన 170 కోట్ల ఖర్చు అగ్రరాజ్యాలు అణుశక్తి పథకాలపై చేస్తున్న వ్యయంలో ఒక అంశంకూడా కాదని అన్నారు. అమెరికా 500 కోట్ల డాలర్లు ఖర్చుపెడుతున్నదని ఆయన తెలిపారు.

తుపాకి గొట్టంద్వారా అధికారం వస్తుందన్న మావో సూక్తికి, భగవంతునిపై విశ్వాసము తుపాకిమందును నిప్పుగా పెట్టుకోవాలన్న నెపోలియన్ సూక్తికి భారతదేశం జరిపిన అణుశక్తి పరీక్ష అనుగుణంగా ఉందని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ వైస్‌చాన్సలర్ డాక్టర్ రాజా సత్యనారాయణ మాట్లాడుతూ అణుశక్తి పరీక్ష మున్ముందు గనుల త్రవ్వడానికి పనికి తీయడానికి ఉపయోగపడగలదనిఅన్నారు. ఆయన అణుశక్తి విస్ఫోట ప్రక్రియను వివరిస్తూ ఇతరుల విమర్శలకు మానవీకమైన పరిమాణాలేకారణమని అన్నారు.

నిజాంకాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పురాజిక్ మాట్లాడుతూ అణుశక్తి సాధనాన్ని శాంతియుత ప్రయోజనాలకోసం ఉపయోగించగలుగడానికి కనీసం ఇంకా ఎనిమిది తొమ్మిది పరీక్షలు జరుపవలసి ఉంటుందన్నారు.

1980 వరకు 8700 మెగావాట్ల అణుశక్తిని ఉత్పత్తి చేయవచ్చునని స్వర్గీయ విక్రమ సారాభాయి అంచనాలేశారని అణుబాంబు రియాక్టర్లు 2000 మెగావాట్ల శక్తిని ఉత్పత్తిచేయగలవని దానిని వ్యవసాయాభివృద్ధికోసం వినియోగించవచ్చునని ఆయన అన్నారు.

గత పదిహేడేళ్లగా ఏడాదికి 5–10 కిలోగ్రాముల ప్లుటోనియం ఉత్పత్తి అవుతున్నదని దీనిని కొత్త పరీక్షలకోసం వాడవచ్చునని ఆయన అన్నారు.

చర్చాగోష్ఠి అనంతరం కొంతమంది అడిగిన ప్రశ్నలకు వక్తలు సమాధానాలు చెప్పారు.

## అంతర్ధానమైన ముగ్గురు గ్రామాభివృద్ధి అధికారుల సస్పెన్షన్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1

కృష్ణాజిల్లాలోని కైకలూరు పంచాయతీ సమితికి చెందిన ముగ్గురు గ్రామాభివృద్ధి అధికారులు రసాయనిక ఎరువుల పంపిణీకి సంబంధించిన రికార్డులతో సహా అంతర్ధానమైనట్లు ఇక్కడ తెలియ వచ్చింది.

ఈ సమితిలో రసాయనిక ఎరువుల పంపిణీ విషయంలో అవినీతిపర చర్యలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా వాటిపై దర్యాప్తు జరిపేందుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిసింది.

ఆర్. డి. వి. శ్రీ అబ్బన్న దీనిపై దర్యాప్తు ప్రారంభించగానే కొండంగి, పాతుమాడు, కలిదిండి గ్రామాలకు చెందిన గ్రామాభివృద్ధి అధికారులు రికార్డులతోసహా అంతర్ధానమైనట్లు తెలిసింది. వారిలో వీరి ముగ్గురిని కైకలూరు బి. డి. ఓ సస్పెండ్ చేసారని తెలిసింది.

## ఆకాశవాణి

సోమవారం 3.6.1974

### హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6

35సం॥ అనుభవం
సరిజీజము బుద్దలు బేజకులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
R అండ్ R అనుపతి
గొంగూడు సంబు మెడికో ఎదురుగ,
కాచిగూడ సిందిర్ తాకీ, హైదరాబాద్-12 ఆంధ్ర
ఫోన్ నెం: 62870 ఇంటి ఫోన్: 38544

దీర్ఘరోగములకు ఉత్తమసిద్ధ వైద్యము
పరిజీజము(బుద్ధ)

బరువుఅవ్వటి నరముల బలహీనతచే ఆంగములచిన్నవై లుమర కాలంలో అనంతృప్తి ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగా సంప్రదించండి:
శ్రీబాలాజీవైద్యశాల డాక్టర్ వరి
టి. వి. రోడ్ ఫోన్ 551 తెనాలి
బ్రాంచి: 98.శ్రీనివాస్ స్ట్రీట్, మద్రాస్-17
(SUVARNA)

RESULT OF
MID DRAW
MADHYA PRADESH STATE LOTTERY

Result Of Draw Held on 29-5-74
FIRST PRIZE OF RS. 5000/-
(ONE IN EACH SERIES)
O 0184145 R 0244426
S 0112636 T 0236649
SECOND PRIZE OF RS. 1000/-
(ONE IN EACH SERIES)
O 0193440 R 0244997
S 0133247 T 0133156
THIRD PRIZE OF RS. 500/-
(TWO IN EACH SERIES)
O 0000412 R 0203806 S 0237500 T 0112312
O 0122054 R 0110345 S 0149562 W 0219884
Main Draw On 9-6-74
The result published in the Madhya Pradesh Gazette shall be deemed to be official announcement of the result of the draw.
INVEST A RUPEE — YOU MAY WIN A LAKH

మంచిరుచి ఎక్కువ కలిగిన
గోపాల్
జాఫ్రాని పత్తి
Zafrani
హైదరాబాద్ స్టాకిస్టు:
కాలియాస్టోర్, సుల్తాన్‌బజార్,
కాయల్ కాలియాస్టోర్, మొజంజాహి మార్కెట్.

భాగ్యనగర్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో
డబ్బు అవసరాన్ని తెలుసుకోండి!

ప్రస్తుత చిట్‌ల షెడ్యూలు

| పెంపకపు మంజూరు | గడువు (నెలలు) | సభ్యులు | చిట్ విలువ |
|---|---|---|---|
| 2,000 | 25 | 25 | 50,000 |
| 1,000 | 30 | 30 | 30,000 |
| 500 | 30 | 30 | 15,000 |
| 500 | 20 | 20 | 10,000 |
| 250 | 40 | 40 | 10,000 |
| 400 | 20 | 20 | 8,000 |
| 150 | 30 | 30 | 4,500 |
| 100 | 30 | 30 | 3,000 |
| 50 | 40 | 40 | 2,000 |

నేడే చేరండి! పొదుపు చేయండి!
భాగ్యనగర్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
5-8-624, 2వ ఫ్లోర్, ఆబిడ్స్, హైదరాబాద్-1. ఫోన్: 38288.
చైర్మన్ యాసాల రాజయ్య
మరియు సి. ఆర్. ప్రభాకర్‌రావు
మేనేజింగ్ డైరెక్టర్లు

# చిత్రభూమి

## సబ్సిడీ బాకీలు, అవార్డుల పంపిణీకి ప్రయత్నాలు

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన విషయాలకు కొత్త రూపమివ్వడానికి ముఖ్యమంత్రి సబ్సిడీ మొత్తాన్ని పెంచడంతోపాటు చలన చిత్ర వ్యవహారాలు చూచే విభాగానికి కొత్త అధికారిని కూడా పంపించారు. ఆ అధికారి శ్రీ వై. రంగనాయకులు. ఆయన కొత్త పదవీ బాధ్యతలను స్వీకరించి ఈ వ్యవహారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ప్రారంభించారు.

ఈ విభాగంవారు వెంటనే చేయవలసిన ముఖ్యమైన పనులు రెండు ఉన్నాయి. ఒకటి సబ్సిడీ బాకీలను చెల్లించడం. రెండవది ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవం జరపడం. ఈ రెండు పనులు వీలైనంత త్వరలో జరిపించడానికి యత్నిస్తున్నారు. డబ్బు అందాలి. నందుల నిర్మాణం జరగాలి. ఆ తర్వాత తేదీల నిర్ణయం జరుగుతుంది.

ఇవి అయిన తర్వాత పరిశ్రమను రాష్ట్రంలో అభివృద్ధి పరచడానికి సంబంధించిన ఇతర అంశాలపై పరిశీలన జరుగుతుంది.

• • •

### ధ్రువచిత్ర పేరిట తమ్మారెడ్డి కొత్త చిత్రం

తమ్మారెడ్డి కృష్ణమూర్తి, ధ్రువచిత్ర పేరిట మైసూర్ ప్రీమియర్ స్టూడియోలో మేనెల 10వ తేదీనాడు కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. ఆ చిత్రానికి తమ్మారెడ్డి భరద్వాజ, డాక్టర్ ఇ. యన్. రెడ్డి నిర్మాతలు. తెనిన్‌బాబు దర్శకుడు.

కృష్ణంరాజు, జయంతి, ప్రభ, గుమ్మడి అబ్బురామలింగయ్య, రావుగోపాలరావు, కె.వి. చలం, పి. వెంకటేశ్వరరావు, రమాప్రభ, పుష్పకుమారి, అనూరాధ నటవర్గంలో ఉన్నారు.

ఈ చిత్రానికి చలపతిరావు సంగీత దర్శకత్వంలో బాలసుబ్రహ్మణ్యం పాడిన ఒక పాటను బాపినీ స్టూడియోలో రికార్డు చేశారు. నారాయణరెడ్డి ఆ పాట వ్రాశారు. పినిసెట్టి సంభాషణలు వ్రాశారు. అమ్మీ ఫిలింస్ పంపిణీదారులు.

• • •

### తెలుగు చిత్రంలో శారద, సంజీవ్ కుమార్

అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్‌వారు తమ కొత్త చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు. మైసూర్ ప్రీమియర్ స్టూడియోలో గత మే 21వ తేదీనాడు ప్రారంభించిన ఈ చిత్రాన్ని మూడు నెలలో పూర్తి చేయాలని నిర్మాతల సంకల్పం. శారద ముఖ్యపాత్రను నిర్వహిస్తున్న ఈ చిత్రంలో హిందీనటుడు భరత్ అవార్డు గ్రహీత సంజీవ్ కుమార్ ఒక పాత్రను నిర్వహిస్తున్నారు. ఇతర పాత్రలలో గిరిబాబు, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు ఉన్నారు. కె. బాపయ్య దర్శకుడు. పి. శాంతారావు నిర్మాత.

విశాఖపట్నం పోర్టుట్రస్టు
టెండరు ప్రకటన

"పూర్తి ఆయిల్‌వార్ప్ పేరియా రీవర్సింగ్" పనికి అనుభవజ్ఞులైన కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారాలలో సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుతున్నవి. అంచనా విలువ రు. 46,844/- అని ఫీస్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టుట్రస్టు వారికి 19-6-1974వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు స్వీకరింపబడును. టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3-05 నిమిషాలకు హాజరయ్యే టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

2. టెండరు ఫారాలు మరియు స్పెసిఫికేషన్లు పొందుటకు ప్రైవేటియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్నం పోర్టుట్రస్ట్ (రెవిన్యూ ఎర్నింగ్ సెక్షన్) వారికి సెట్ టెండరు ఫారాలకు రు 10/-(పది రూపాయిలు మాత్రమే) పని చేయు ఏరోజైనా రొక్కంగా చెల్లించాలి. ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్ నుండి పొందిన రొక్కం రసీదును టెండరు ఫారాలు వగైరా అడుగు ఫీస్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టుట్రస్ట్‌వారికి అందజేసి దరఖాస్తులు అతచేర్చాలి. దరఖాస్తులో (i) పైకం పీడని కొరకు తెల్పినారో అనసేరు (ii) టెండరు చేయాలని అభిలషించే కంట్రాక్టరు పేరు (iii) అతని చిరునామాను స్పష్టంగా పేర్కొనాలి.

3. టెండరు ఫారాల ఇచ్చిన మనియార్డరుద్వారా పంపిన పక్షంలో టెండరు ఫారాలు ఏ పనికైతే కావాలో అదని పేరు ఎం. ఓ. కూపనులో స్పష్టంగా పేర్కొనాలి. పూర్తి వివరాలను పొందుపర్చని పక్షంలో పరిశీలించబడ్డని పక్షంలో టెండరు పేపర్లు అప్పజెప్పబడు మరియు డీసెంట్ పోర్టుట్రస్ట్ బాధ్యత వహించదు.

4. టెండర్లను తెరుచుటకు నిర్ణయించిన తేదీన టెండరు జాగిరాలు అప్పజెప్పబడు.

5. అవిశాఖగల టెండర్లు గతమూడు సంవత్సరాలలో రు 47,000/- లకు తక్కువగాని ఇట్టి పనులను చేయుటలో తమ అనుభవాన్ని పొంది వచ్చాలి. ఈ సమాచారాన్ని టెండరు ఫారాలకై కలిపి దరఖాస్తుతో జతపర్చాలి. లేనిచో టెండరు పేపర్లు అప్పజెప్పబడవు మరియు చెల్లించిన పైకం వాపసు ఇవ్వబడదు.

6. పైన తెల్పినట్లే కాకుండా ఎట్టి కారణం చూపకుండా ఏమాత్రమైనా టెండరు జాగిరాలను అప్పజెప్పుటకు చీఫ్ ఇంజనీర్ హక్కు గలదు.

చీఫ్ ఇంజనీర్

### కొత్త నటుడు సుధీర్

అంతా కొత్తవాళ్ళతో పి. గంగాధరరావు నిర్మించిన "నీడలేని ఆడది" రంగుల చిత్రంలో ఒక ముఖ్య పాత్ర ధరించిన, సుధీర్ తొలిచిత్రమైనా వృద్ధిలోకి వచ్చే లక్షణాలు ఉన్నాయని అందరిచేత అనిపించుకున్న సుధీర్ వృత్తిరీత్యా ఇంజనీరైనా నాటక కళలో శిక్షణ పొందాడు. నాట్య విద్యాలయం వారి డిప్లొమా పొందడమేగాక అదే నాట్య విద్యాలయంలో ఉపాధ్యక్షుడుగా పని కూడా చేశారు.

• • •

### డి. రామలింగంతో రచయితల ఇష్టాగోష్ఠి

సుప్రసిద్ధ రచయిత, మద్రాసులోని ప్రాంతీయ సెన్సార్‌బోర్డులో అధికారి అయిన డి. రామలింగం నగరానికి ఎచ్చిన సందర్భంగా శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో రచయితల ఇష్టాగోష్ఠి సమావేశం ఒకటి గురువారంనాడు ఏర్పాటు చేశారు. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు ఈ సమావేశానికి పిలవగానేవచ్చి ఆసక్తి జనకమైన విషయాలు చెప్పినందుకు శ్రీ రామలింగానికి కృతజ్ఞతలర్పించారు

• • •

### పాత్ర ప్రయోగం "మాలపల్లి"

చిక్కడపల్లి ఆంధ్ర విద్యాలయం హైస్కూలు ఆవరణలో మే-26వ తేదీనుండి రోజూ "మాలపల్లి" పేరిట ఒకప్రదర్శన జరుగుతున్నది. ప్రయోక్త కృష్ణ దీనిని "జీవనాటకం" అన్నారు. ఇది ఉన్నవ లక్ష్మీనారాయణపంతులు వ్రాసిన నవలకు నాటకరూపం. అయితే ఇది మామూలుగా మనం అలవాటుపడిన రంగస్థల నాటకం కాదు. దీనిలో 12రంగస్థలాలు ఉన్నాయి. రంగస్థల బాహుళ్యంచేత, సన్నివేశ నిర్వహణా విధానంచేత దీన్ని సర్కస్‌తో పోల్చవచ్చు. కైలినిబట్టి సినిమాతో కూడా పోల్చవచ్చు. నాటకీయత ఉండనే ఉన్నది. వీటన్నిటి సమ్మేళనం, ఇదొక ప్రయోగం. ప్రయోగాత్మకత ప్రేక్షకులను ఆకర్షించదగినదైన, రంజింపజేయదగినదైన, ఆదరింపదగి ఉంటుంది.

ఈ విధంగా రంగస్థల బాహుళ్యంతో నాటక ప్రదర్శన మనదేశంలో కాశ్మీరి కాదనిశ్రీకృష్ణజెప్పారు. గద్వాలప్రాంతంలో మూడుచెట్ల మంటపపై నాటక ప్రదర్శన జరపడం మనకు, వందేళ్ళ క్రితం నుండి ఈ శతాబ్దిలో జరపయ్యోదరాబాద్ వరకు ఉండేదట. అవి నిజంగా ఒకదానిపైన ఒకటి ఉండే, ఈనాటకరంగస్థలాలు నిజంగాను, సమర్థవంతంగాను నిర్మితాలు.

ఈ రంగస్థలాలలో ఏకకాలంలో ఒకటికి మించినచోట్లలో నటీనటులు నటిస్తూ ఉన్నా ప్రధానమైన సన్నివేశం ఒకచోటే ఉంటుంది. దానివైపు స్పాట్‌లైట్ వేసి ప్రేక్షకుని దృష్టిని ఆకర్షిస్తున్నారు. అలా కథలో ముఖ్యసంఘటన ఎప్పుడు ఎక్కడ జరిగితే అక్కడ స్పాట్ లైటువేస్తున్నారు. పాశ్చాత్యదేశాలలో ఎనిమిది అంతస్థుల రంగస్థలాలలో నాటక ప్రదర్శన ఉంది. సమస్యలేదు. అదీ ఈ నవ్యశైలి పోలుదగినది.

సమాజంలో తరతరాలుగా ఉంటున్న ఆర్థిక సమస్యలకు అహింసాయుత పద్ధతి సంమర్దణ ఒక పరిష్కారం కావచ్చునని నవలలోని సంవాదాన్ను, తర్కాన్ను జగ్గని ఉదంతాల పరంగా చెప్పడానికి దీనిలో యత్నించారు.

కృష్ణప్రయోగంలో 50మంది నటీనటులు పాల్గొంటున్నారు. వందలో బాలాసుందరి మంచి నాటకానుభవంకలవారు. కొందరు సినిమాఅనుభవం కూడా కలవారు. అందరూ చక్కగా నటిస్తున్నారు. కథలో రంగస్థలంమీద రూపనిర్మాణాలను వెనుక బుర్రకథ రూపంగా మధ్యమధ్య చెబుతున్నారు. లోపముంటూ ఏదైనా ఉంటే నవలకు అందంగా ఉండటం. చక్కదనే. సన్నివేశ పరంపర రక్తకట్టకపోగానే ఇది ప్రేక్షకునికి మరపురాని అనుభవం అవుతుంది.

ఈ నాటకాన్ని తీర్చిందిన నన్నయగారి, నిర్మాత కె. యం. వి. రాజారావు, ప్రయోక్త ఏ. ఆర్. కృష్ణ, ప్రదర్శన బృందం పేరు నవరసనటబృందం, సమీక్షకుడు జి. ఆర్. సి.

### అందరూ దొంగలే

పద్మపి ప్రొడక్షన్స్ పేరిట అక్కినేని ఆనందరావు నిర్మించిన "అందరూ దొంగలే" చిత్రం "విక్టోరియా 203" అనే పేరిట హిందీలో వచ్చిన చిత్రానికి అనుకరణ. హిందీచిత్రాలు తెలుగుదేశంలో వారాల తరబడి ఆడుతున్నాయి గనుక వాటి అనుకరణలు తెలుగులోవచ్చినప్పుడు మూలంతో పోల్చుకోవడంపండివి తప్పవు. అలా పోల్చుకున్నప్పుడు దీనికంటె అది చాలా బాగుంది అనిపించడం సహజం.

అందరూ దొంగలే చిత్రానికికూడా అటువంటిబాధతప్పదు. పైగా మూలంలోఅశోక్‌కుమార్, ప్రాణ్‌వంటి ప్రతిభావంతులైన నటులు కొత్త పద్ధతిలో సన్నివేశ కల్పన అక్కడక్కడ చేసుకుని సంభాషణ అప్పటి కిప్పుడు అల్లుకుంటూ పోయారని, ఆప్రయోగంవిజయవంతమైనందునచిత్రానికి కొత్తదనం సమకూడిందని సంబంధీకులు చెప్తారు. అది నిజమే అయిఉంటుంది. అటువంటి ప్రయోగం ఇక్కడ చేయడానికి అవకాశంలేదు. అందునేత రంగారావు, నాగభూషణం ప్రతిభావంతులైన నటులే అయినా రాణించలేకపోయారు. దీనికి తోడు హీరోగా శోభన్‌బాబు వంటి అగ్రశ్రేణి నటుడిని పెట్టుకున్నారు. గనుక ఆయనకుతగినట్టుగా ఆ పాత్రను పెంచారు. వెరసి ఆమూలాగ్రం ఆహ్లాదకరంగా ఉండవలసిన చిత్రం కాస్తా విసుగు కలిగిస్తుంది. దర్శకుడు వి. బి. రాజేంద్రప్రసాద్‌కూడా చేయగలిగిందేమీలేదు.

పోతే సెట్స్ భారీగా ఉన్నాయి. రంగుల చిత్రం. ఆరుద్ర ఆత్రేయ కొసరాజు వ్రాసిన ఆరు పాటలు ఉన్నాయి. కాని ఒక్కటీ చెవికి ఇంపుగాలేదు. మహాదేవన్ సంగీత దర్శకుడు. పాటల చిత్రీకరణకూడా ఆకర్షణీయంగాలేదు. కాస్త సందర్భోచితంగా కూడా లేవు. ఆత్రేయ కమిడిపాటి కలసి వ్రాసిన మాటలలో అక్కడక్కడ మంచి చెణుకులు ఉన్నాయి. అన్నపూర్ణాబాబు ఈ చిత్రాన్ని నిర్మించి తీశారు.

• • •

### వీనస్ "మంచివాడు" శతదినోత్సవం

వీనస్ కంబైన్స్ చిత్రం మంచివాడు శతదినోత్సవం శనివారంనాడు జరిగింది. విజయవాడ నవరంగ్ గుంటూరు శ్రీకళా, విశాఖ ప్రకాశ్, తిరుపతి మినీ ప్రకాష్ థియేటర్లలో ఈ చిత్రం నూరు రోజులు ఆడింది. శతదినోత్సవ సందర్భంగా శనివారంనాడు విజయవాడలో జరిగిన సభకు శాస్త్రి విద్యుత్శక్తిశాఖ మంత్రి జి. బాబూరావు అధ్యక్షత వహించారు. పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రి కనుమూరి వెంకట్రావు ట్రోఫీలు పంచిపెట్టారు.

• • •

### "కృష్ణవేణి" ఈనెలలో విడుదల

కృష్ణంరాజు నటిస్తున్న గోపీ కృష్ణా మూవీస్ వారి ఈస్ట్‌మన్ కలర్ "కృష్ణవేణి" చిత్రం ప్రారంభించిన నూరు రోజులలోగా అనుకున్న ప్రకారం షూటింగ్ కార్యక్రమం పూర్తయింది.

నిర్మాత తుంపాటి గోపి దర్శకులు వి. మధుసూదనరావు, కాయగ్రాహకులు కన్నప్ప, ముఖ్య నటీనటులు: కృష్ణంరాజు, జయసుధ, సంగీతదర్శకులు విజయభాస్కర్, లక్ష్మీ ఫిలింస్ ద్వారా ఈనెలలో విడుదలవుతుంది.

ప్రకటన

కింగ్‌కోఠిలోగల తెలుగు బాల/బాలికల హాస్టలు 1974 జూన్ 20వ తేదీ నుండి ప్రారంభమగును. అడ్మిషన్‌కు దరఖాస్తు చేయాలని అభిలషించే విద్యార్థులు దరఖాస్తు ఫారాన్ని సక్రమంగాపూర్తిచేసి రు.50/-లు డిపాజిట్ పైకంతో జూలైగా 15-6-74వ తేదీలోగా అందజేయాలి. 22-6-1974వ తేదీ ఉదయం 10గంటలకుండి ఇంటర్వ్యూ జరుగును. దరఖాస్తు ఫారాలను కార్యాలయము నుండి రు. 1/- మాత్రమే చెల్లించి పొందవచ్చును.

సం/- సెక్రటరీ
తెలుగు బాలుర హాస్టలు,
షేర్ గేట్,
కింగ్ కోఠి, హైదరాబాదు.

సునీల్‌దత్
ద్విపాత్రాభినయం

నారంగ్‌దేవిమ్మవారి 12వచిత్రం "రాధ కనమ్"లో సునీల్‌దత్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. బాంద్ దర్శకుడు రేఖా కథా నాయిక. ఈ పద్మ ఈ చిత్రానికి బొంబాయి బాందివిలీలోని బహిరంగ స్టూడియోలో కొన్ని దృశ్యాలు చిత్రీకరించారు. ఆరు రీళ్ళు సిద్ధమైనాయి.

రేడియో టెలివిజన్ శిక్షణ
త్వరపడండి
6 నెలలకోర్సు, థీరీపరియుప్రాక్టికల్
ఉదయం సాయంత్రము శిక్షణ ఇచ్చి
I.T.E.S. పరీక్షలకు పంపబడును.
కొద్ది సీట్లు గలవు.
చేరుటకు ఆఖరు తేదీ 8-6-1974
రేడియో అండ్ టెలివిజన్
ఇన్‌స్టిట్యూట్
15-2-34, గౌలిగూడ చమన్,
హైదరాబాద్.
టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ ఆఫీసువద్ద

జమున దర్శకత్వం

జమున కూడా దర్శకత్వం చేపట్టింది. డి. కామేశ్వరి వ్రాసిన అరుణ నవల ఆధారంగా నిర్మాణమవుతున్న చిత్రానికి ఆమె దర్శకత్వం వహించడమే గాక ముఖ్య పాత్రనుకూడా నిర్వహిస్తున్నది. ఆగస్టులో ఆ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది.

FROEBEL'S
KINDERGARTEN
& PRIMARY
SCHOOL
Gunfoundry Road, Hyderabad
Teach your children the 'Froebel's playway' method of education in a congenial, cordial and cosmopolitan atmosphere. Our highly educated, efficient and experienced staff, are a guarantee of their success. Admissions have just commenced. Limited Seats: Ph. No: 34936.
Mrs. Kusum Sickond
M.A. (Eng.), M.A. (Hist.), B.Ed.
(Head Mistress)

గుప్త పురోగముల చికిత్సా కేంద్రము
శ్రీ పుష్పలత సమర్పణ.
పెండ్లి కన్న ముందు లేక పెండ్లి తరువాత పిత సంభవించిన నరముల బలహీనత లేక అంగ వ్యాధులు గమనించ

శ్రీడా॥ దేశ్‌ముఖ్
ఎల్.ఎం.ఎస్.సు సంప్రదించండి. పూర్తియైన సంపద పొందండి: నరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును.
సమయం: ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00నుండి 8-30 గంటలవరకు.
రూప్ క్లినిక్
దిల్‌షాద్‌టాకీస్ పక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్, హైదరాబాదు-ఆం.ప్ర
గమనిక: ఆదివారంకూడాతెరచియుండును.

"బాబు పొడుగ్గా, వెడల్పయిన బుజాలతో, గట్టి, తెల్లని పళ్ళతో పెరుగుతాడు."
"ఎందువల్లనంటే, నేను కాల్షియం-శాండోజ్ తీసుకుంటున్నాను గనుక"

పిల్లలు పసిపాప పళ్ళు, ఎముకలూ పెరుగుతూ ఉన్నప్పుడే తయారవుతాయి. అప్పుడే పాపకు కాల్షియం అత్యవసరం. దానిని పాలే అందివ్వగలవు. తేలికైన కాల్షియం-శాండోజ్ పద్ధతిలో.

రోజుకు మూడు సార్లు 3.4 మిల్లీల పొప్పుడు కమ్మని, రాస్బెరీ రుచి కలిగి విటమిన్లు డి, డి2 మరియు విటమిన్‌తో పుష్టివంతం చేయబడిన కాల్షియం-శాండోజ్ మిల్కును పప్పుదంతం చేయండి. పిల్లలు పాప గట్టి పళ్ళు, పటిష్టమైన ఎముకలూ కలిగినదిగా తయారు అవుతుంది. మీకు కాల్షియం లోపంగాని, కాళ్ళు పట్టుటంగాని, కండరాల నొప్పిగాని ఉండదు.

శాండోజ్‌ను ఎక్కువ సేవించండి—వారు ప్రపంచంలో శుద్ధమైన కాల్షియం తయారీ చేయడంలో ముందంజ వేశారు.

నీలిపైభాగంగల
955

ఎవరెడి 955-ధరకు మించే పని యిస్తుంది

పని—
శక్తి నష్టం తేనంతగ ఎంతో కాలం బాగా పని చేసేందుకు అదనపు శక్తి మీకు లభ్యమగును.

శక్తి—
ప్రత్యేకమైన లోహపు దిగువభాగం సెలసెలా బాగా అంటిపెట్టి వుండేలా చేస్తుంది-తయారైన శక్తినంతా ఉపయోగపడేలా చేస్తుంది.

సంరక్షణ—
దళసరైన అనేక పొరలుగల ప్లాస్టిక్ తొడుగు తేమను అరికట్టి మీ పాకెట్‌ని సంరక్షించును.

ఎవరెడి-సుదీర్ఘకాలపు నిల్వతో అగ్రగణ్యత

వూర్తియౌవనం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. [illegible] ఆరోగ్యాన్ని పొందండి. [illegible] విషయంలో 12 గంటల సమయం వాడును. వేళలు: ఉ॥ 9-00 నుండి రా॥ 9-30

రాజా డిస్పెన్సరీ

సికింద్రాబాద్ కాచిగూడ పోలీసుస్టేషన్ పక్కన హైదరాబాద్-27 ఫోన్: 52519.

ఆగ్ మార్క్

రుచికరమైన భోజనాలకు
లంగర్ బ్రాండ్
మసాలాలు వాడండి
ట్రేడ్ మార్క్
గేరంటెడ్
ఆనంద్‌జి జీవ్‌రాజ్ శా
సబ్‌వేలర్ స్ట్రీట్ పోండమార్కెట్
సికింద్రాబాద్
లంగర్ బ్రాండ్ మసాలాలు అన్ని దుకాణంలలో లభిస్తుంది
హైదరాబాద్ ఫోన్ నంబర్ 41213

(IZRA)

డాక్టర్లు—డీలర్లు—ఇన్‌స్టిట్యూట్లు—ఫ్యాక్టరీలు
మీకు కావలసిన వాటికై మమ్ము సంప్రదించండి:
బి. పి అపరేటస్, డార్క్ బ్యాగ్ వస్త్ర పరికరాలు సిరంజీలు—సూదులు—రబ్బరు వస్తువులు—ప్లాస్టిక్ వస్తువులు—ఎనామిల్ వేర్—పోర్సిలీన్‌వేర్—గ్లోవులు, రబ్బరు సర్జికల్—పరిశ్రమలు థర్మామీటర్లు—హైడోమీటర్లు లాక్టోమీటర్లు...వగైరా, వగైరాలకు.

అద్భుతమైన దేశీ వాషింగ్ పౌడర్ రు 7-50 ప్యాకెట్ 950 గ్రాములు

సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులు:
విక్రేయుండు:
దేశాయ్ సర్జికల్ అండ్ మెడికల్ ఏజన్సీస్
బాగర్‌టాకీస్ బిల్డింగ్, ఆబిడ్‌రోడ్, హైదరాబాదు,

లాసా
స్పెషల్ టీ
లంసా
చాకొలెట్ టీ
ఒకసారి ప్రయత్నించి
రుచి చూడండి
మళ్ళీ వదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.

ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయము: ఎవెన్యూరోడ్, బెంగుళూర్-560002

చైర్మన్: ఎం. ఆర్. ఆర్యా

ఇప్పుడు హెచ్చు వడ్డీరేట్లను అఫరుచేస్తోంది:

| ఫిక్స్‌డ్ డిపాజిట్ గడువు | సాటుకు వడ్డీ రేటు |
|---|---|
| 6 నెలలు మరియు అంతకు పైగా కాని 9 నెలలలోపు | 5 3/4% |
| 9 నెలలు మరియు అంతకుపైగా కాని 1 సంవత్సరములోపు | 6 1/2% |
| 1 సంవత్సరము మరియు అంతకుపైగా కాని 2 ఏండ్లలోపు | 7% |
| 2 ఏండ్లు మరియు అంతకుపైగా కాని 3 ఏండ్ల వరకు మరియు 3 ఏండ్లు చేరియుండేదాకా | 7 3/4% |
| 3 సంవత్సరాలపైగా కాని 5 ఏండ్ల వరకు మరియు 5 ఏండ్లు చేరియుండేదాకా | 8% |
| 5 సంవత్సరాలకు పైగా | 8 1/4% |

దేవాదాయ విద్య, మరియు ధర్మసంస్థలు వగైరా డిపాజిట్లపై 1/2% అదనపు వడ్డీ కలదు.

త్వరలో దిగువ బ్రాంచీలు తెరువబడనున్నవి.

దిక్‌మగలూర్, హాసన్, బెంగుళూర్, ఇబ్రహీంసాహెబ్ స్ట్రీట్ (కర్ణాటక) సేలం (తమిళనాడు), నర్సరావుపేట (ఆంధ్ర)

# ఈవారం గ్రహబలం

**2-6-1974 నుండి 8-6-1974 వరకు**

ప్రొఫెసర్ మూర్తి, ఎం.ఎ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1118/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

## గ్రహస్థితి

శుక్రుడు మేషంలో;
రవి, కేతువులు వృషభంలో;
బుధ, శనులు మిథునంలో;
మఙ్గళుడు కర్కాటకంలో;
రాహువు వృశ్చికంలో;
గురుడు కుంభంలో;
చంద్రుడు, తుల, వృశ్చికం, ధనస్సు మకరాలలో

## మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1, ఏప్రిల్ 15 మే 14 మధ్య పుట్టిన వారికి)

కొన్ని పరిస్థితులు మిమ్మల్ని చిక్కుల లోనికి లాగేవిగా కనబడుతున్నా దైవకృపవల్ల మీకే యిబ్బందీ లేకుండా పోతుంది. ఈ వారమంతా మీ శ్రమంతా సఫలీకృత యవుతుంది. దాని మీ కృషికి తగిన సత్ఫలితాలు లభిస్తూ ఉండడంవల్ల మీరేమీ ఆందోళన చెందవలసిన అవసరంఉండదు. మీ ఆరోగ్యం విషయంలో మాత్రం శ్రద్ధ అవసరం. మీఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు తృప్తినీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా దానికి సరిపోయే ఆదాయం కూడా లభిస్తూ ఉండడంవల్ల కాలం సవ్యంగానే గడిచిపోతుంది. మీవృత్తి వ్యాపారాల్లో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. కాని వాటిని మీరు సమయస్ఫూర్తితో సకాలంలో పరిష్కరించేయగలుగుతారు. ప్రయాణాలు ఈ వారంలో లాభదాయకం కాజాలవు.

## వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2 మే 15 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

మంగళ బుధ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల వీలున్నది. కాని మీరు ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పైఅధికారుల నుండి మాట రాకుండా తగు జాగ్రత్త వహించడం అవసరం. మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తినిమాత్రమే అందజేయగలుగుతుంది. ఆదాయానికి మించిన ఖర్చులు ఎదురౌతూ ఉండడంవల్ల మీరు కొంత ఆందోళన చెందవలసి వస్తుంది. మీ కుటుంబంలో మీరు తలపెట్టుకున్న శుభ కార్యాలు ఏదో కారణాన వాయిదాపడే సూచనలున్నాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

## మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 జూలై 14 మధ్య పుట్టినవారికి)

తలపెట్టుకున్న ప్రతిపనికీ ఏవో ఆటంకాలేర్పడుతున్నట్టే కనబడుతున్నా మీకీ వారంలో ముఖ్యమైన విషయాలన్నింటిలోనూ విజయాన్నే సాధించగలుగుతారు. ఈ విషయంలో మీకు సన్నిహితులైన బంధుమిత్రుల సహాయం మీకు తప్పక లభిస్తుంది. వృత్తుల్లో, వ్యాపారంలో ప్రస్తుతం ఎట్టి మార్పులనూ తలపెట్టడం మంచిది కాదు. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలను కూడా ఇప్పట్లో వాయిదా వేయడమే మంచిది. ప్రయాణాలు చేసేపుడు జేబుదొంగల పట్ల అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుగుతుంది.

## కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష, జూలై 15 ఆగస్టు 14 మధ్యపుట్టిన వారికి):—

ఏదో రీతిన మీ కుటుంబఅవసరమైన డబ్బు మీ చేతికి అందుతూనే ఉంటుంది. కాని కొన్ని వ్యవహారాల్లో అనవసరంగా అధికంగా డబ్బు ఖర్చు చేయవలసి యుండడం మీ మనస్సుకు ఆందోళన కలిగిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో మీరు ఎంతో మెలుకువతో వ్యవహరించాలి. రాజకీయనాయకులు తమ ప్రత్యర్థులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి. మీరు మంచిచేయబోయినా దానికి చెడు ఫలితాలే ఎదురౌతూండడం మీకు చికాకును కలిగిస్తుంది. మీ వృత్తి వ్యాపారాల్లో తలపని తలంపుగా కొన్ని సమస్యలు ఎదురుకావడం వాటిని పరిష్కరించడంలో కాలంగడచిపోవడం సూచించబడుతున్నాయి.

## సింహం

మధ్యపుట్టిన వారికి)
(మఘ, పుబ్బ, ఉత్తర 1
ఆగస్టు 15 సెప్టెంబరు 14
మీరు గతంలో చేసిన కృషికి సత్ఫలితాలు యిప్పుడు లభ్యం కాగల సూచనలున్నాయి. మీకు దూరపుల నుండి పెద్ద మొత్తాలలో డబ్బు రాగల వీలున్నది. మీ కుటుంబంలో శుభకార్యప్రయత్నాలు అనుకూల ఫలితాలు నిస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు కలసి వస్తాయి. వృత్తులు వ్యాపారాలు త్వరితమైన అభివృద్ధిని సాధిస్తాయి. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు కూడా అనుకూల ఫలితాలనిస్తాయి. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాజీంపు ఏర్పడుతుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు. మీగృహానికి అతిథులరాక మీ మనస్సుకు ఆనందాన్ని కలిగించినా ఖర్చులు మాత్రం విపరీతంగా ఉంటాయి.

## కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2 సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టిన వారికి)

సోమ మంగళ వారాలలో మీరు తలపెట్టుకున్న ప్రయాణాలు ఏకొంతయిన ప్రయోజనాన్ని చేకూరుస్తాయని చెప్పవచ్చు. ఉద్యోగంలో మార్పులకై చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలు నీయగల వీలున్నది. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు చాలా హెచ్చుగాఉన్నా అంతకు మించిన ఆదాయం ఉండడంవల్ల మీ నెలసరి ఏకొంతయిన వృద్ధి చెందుతాయని చెప్పవచ్చు. వృత్తులూ వ్యాపారాలు త్వరితమైన అభివృద్ధిని సాధించగలుతాయి. మీ ఆరోగ్యం విషయంలోమాత్రం తగు మందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం.

## తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3 అక్టోబరు 16 నవంబరు 14 మధ్యపుట్టినవారికి)

ఏ విషయంలోనూ ఆత్రాశలకూ, ప్రలోభాలకూ లోను కాకుండా మీకీ వారంలో ఎంతో నిగ్రహంతో వ్యవహరించవలసి యుంటుంది. సంగీత సాహిత్యాలపైన, లలితకళలపైన మీకున్న ఆసక్తిని, మీలోని బలహీనతనూ గ్రహించి మిమ్మల్ని చెడు మార్గాలలోనికి లాగాలని ప్రయత్నించేవారు కొందరు మీకు తారసిల్లుతారు. చేతిలో డబ్బు ఉన్నది కదాఅని దుర్వ్యయం చేయడానికి సిద్ధపడే పరిస్థితుల వల్ల కొంత యిబ్బందిని ఎదుర్కొనవలసి యుంటుంది. ఈ వారంలో ప్రయాణాలు లాభదాయకం కాజాలవు. వాహనాలు నడపడంలో ఏమాత్రం తొందరపాటు లేకుండా వ్యవహరించడం అవసరం.

## వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15, డిసెంబర్ 14 మధ్యపుట్టిన వారికి)

మీ కుటుంబ వ్యవహారాలు మీ మనస్సుకు చికాకుపరచేవిగాఉన్నా మీరు నిగ్రహాన్ని కోల్పోరాదు. మీ బంధు మిత్రులతో కొన్ని ముఖ్యమైన విషయాలలో వివాదాలు ఏర్పడే సూచనలున్నాయి. మీ ఆరోగ్యం కూడా ఈ వారంలో అంతగా సంతృప్తి నివ్వజాలదు. ప్రయాణాలు ప్రమాదకరంగా ఉండడమేకాక నిష్ప్రయోజనంగా పరిణమించడంవల్ల మీ రెంతో ఆందోళనకు గురి అయే సూచనలున్నాయి. పాత్రమైనంత పరకు ఒంటరితనాన్ని కోరుకొనకుండా మీరు సన్నిహితులైన మిత్రుల వద్ద సరదాగా కాలంగడిపే ప్రయత్నం చేయడం మంచిది. ఆహారం, నిద్ర విషయంలో ఏ మాత్రమూ అశ్రద్ధ కూడదు.

## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1; డిసెంబరు 15 జనవరి 13 మధ్యపుట్టిన వారికి)

ఉద్యోగంలో మార్పులకై మీరుచేస్తున్న ప్రయత్నాలు కొంతవి ఆలస్యంగానయినా కలసివస్తాయి. ఉన్నత స్థాయి గల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. మీ వృత్తి వ్యాపారాలు త్వరితమైన అభివృద్ధిని సాధిస్తాయి. కోర్టు వ్యవహారాలు కూడా మీకు అనుకూలంగానే పరిష్కారం కాగల్గుతాయి మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తి నిస్తుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. సాహిత్య కళా రంగాలలో మీ ప్రతిభకు రాజింపు ఏర్పడుతుంది. నూతన వ్యక్తులతో పరిచయమూ, నూతన ఆదాయ మార్గాలు లభిస్తాయి. ప్రయాణాలు లాభదాయకమే కాగలవు గురు, శుక్రవారాలలో శుభవార్తలేమైనా అందే వీలున్నది.

## మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14 ఫిబ్రవరి 14 మధ్యపుట్టినవారికి)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానేఉంటుంది. మంగళ బుధవారాలలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. మీ కుటుంబ మందలి వ్యక్తులకై విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్థిరాస్తి సంపాదనం ప్రయత్నాలు కూడా ఫలనివస్తాయి. మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతమే కాగల్గుతాయని చెప్పవచ్చు. ఉన్నత స్థాయిగల మీమిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తాయి. కోర్టువ్యవహారాలు మీకు అనుకూలంగానే ఇష్యగల్గుతాయి.

## కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 ఫిబ్రవరి 16 మార్చి 14 మధ్యపుట్టిన వారికి)

శ్రమ తప్పక పోయినా తగిన ఫలితం లభిస్తూ ఉండడంవల్ల మీ కేమీ లోపమని పించదు. ప్రయాణాలు కొంతశ్రమకరంగా ఉన్నా ప్రయోజనకరంగానే ఉంటాయి ఆర్థిక పరిస్థితి ఈవారంలో మీకుసామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. డబ్బు ఏదో రీతిగా చేతికి అందుతూనే ఉన్నా ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరేమాత్రం నిలువచేసుకొనే వీలుండక పోవచ్చు. కోర్టు వ్యవహారాల్లో రాజీ పద్ధతిని అనుసరించడమే ఉచితం. ఉద్యోగులలో ఉన్నవారు తమ పైఅధికారుల మెప్పును పొందడానికై శ్రమించి పని చేయవలసియుంటుంది. రాజకీయనాయకులు దూర ప్రయాణాలుచేసే అవకాశం ఉంటుంది.

## మీనం

పూర్వాభాద్ర, ఉత్తరభాద్ర, రేవతి మార్చి 15 ఏప్రిల్ 14 మధ్య పుట్టిన వారికి):—

మీరు తలపెట్టుకున్న పనులకు మొదట్లో కొన్ని ఆటంకాలు ఏర్పడినా వారాంతంలోగా మీరు అనుసరించినరీతిలోవిజయవంతంగా ముగుస్తాయి. ఈ విషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది ఖర్చులు హెచ్చుగా ఉన్నా మీరి వారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువ చేసుకొనే వీలుంటుంది. కోర్టు వ్యవహారాలలో జాగ్రత్త అవసరంకుటుంబంలో శుభకార్య ప్రయత్నాలుకొంత ఆలస్యంగానైనా అనుకూల ఫలితాలనిస్తాయి. వృత్తులు వ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. ఉద్యోగాలలో మార్పులకై చేసే ప్రయత్నాలు కలసివస్తాయి.

(IZRA)

హాబ్ డబ్
(ఆలిండియా రిజిస్టరు నెం. 409)
పిల్లల దగ్గు, కడుపు నొప్పి, మలబద్ధకము, కొమ్ముకొప్పి మరియు అనేక రోగములకు 41 సం॥ నుండి హైదరాబాదు దక్కనులో 16 జిల్లాలలో వాడుకలో నున్నది. ఈమందు ప్రతి మెడికల్‌షాపులో మరియు అన్నిచోట్లదొరుకును. ధర 0-45 పైసలు.
హాబ్ డబ్ కం,
దేవి దవాఖానా అబ్దుల్ ఖయూం వీధి, మోజంజాహి మార్కెట్, హైదరాబాద్-1
ఆం. ప. ఫోన్ నం. 41984

(IZRA)

మీ భవనాలను ఆకర్షణీయమైనవిగా చేయుటకు
నేషనల్స్ అత్యుత్తమ
బ్యూటీ సెమ్
వాటర్ ప్రూఫ్ సిమెంట్ పెయింట్‌నే ఉపయోగించండి!
అన్ని ప్రముఖ పెయింటు షాపులలో లభ్యమగును.
For free advice dial 72152 or write to NATIONAL, Post Box No. 1501, Secunderabad-3.

మారుతున్న కాలంలో పలురకాల చీరెలు!
కొత్త సమానాలలో లభిస్తాయి!
తరచుగానూ, ప్రతి నిత్యమూ, ప్రత్యేక సందర్భాలలో ధరించుటకు
ఆకర్షణీయమైన డిజైనులలో గలవు!
ఇంకా భారతదేశపు ప్రముఖ మిల్లులనుండి
సూటింగులు
షర్టింగులు
మడూరి అండ్ మొలుగు
(గద్వాల దుకాణము)
జనరల్ బజార్ - సికిందరాబాద్, ఫోన్: 72396.

(A.A.)

వ్యాపారాభివృద్ధికి

కానిమ్ము. కాని సహాయత అనుకూలం చేసు:

అర్థశాస్త్రంలో మనం వ్యాపారం పెట్టడానికి మూడు మాత్రాలు - డబ్బు, దేవాతత్వరత, విందు. విందులు వ్యాపార ధర్మంగా మారిన ఈ లోకంలో కూడా సహాయత నమ్మినది. అనారలో పెట్టనది యీ మూడు మాత్రాలనే. అదే సహాయత వ్యాపారాభివృద్ధికి దోహదం చేయు. వేలాది వర్తకులకు సహాయపడి వున్న విశ్వాసాన్ని మరింత గట్టిపరిచాయి. సత్యులను వ్యక్తిగతంగా గుర్తించటమే కాదు. వారిలో ప్రతి ఒక్కరినీ అతి ముఖ్యవిలువైన వ్యక్తిగా గుర్తించి అడుగుజాడలు ఏర్పాటు చేయటం ప్రత్యేకతలు. ఏ కాలంలో, ఏ రకపు వ్యాపారమైనా సహాయత వ్యాపార పద్ధతులలో తీర్చిదిద్దుకోవటం అతి ముఖ్య విలువైనదే అనే సహాయత దినపత్రికలు ప్రచురించి ప్రత్యేక సోపానాలు.

సత్యులను వారి అవసరాలను గుర్తించే సంస్థ సహాయత

సహాయత
చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు:
రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్ - 500003.
ఫోన్: 75876

హైదరాబాదు ఆఫీసు:
వెంకట్లా స్టేషన్ రోడ్,
హైదరాబాద్ - 500001.
ఫోన్: 42851

## మలేసియా-చైనా మధ్య దౌత్యసంబంధాలు

కౌలాలంపూర్, జూన్ 1 (ఎ. ఎస్.పి)

మలేసియా, చైనాలు నిన్న అధికారికంగా దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకున్నాయి.

పీపుల్స్ రిపబ్లిక్ చైనా అంతటికీ చట్టబద్ధమైన ఏకైక ప్రభుత్వమనీ, తైవాన్ చైనాలో అంతర్భాగమేనని మలేసియా గుర్తిస్తున్నదని పేర్కొంటున్న సంయుక్త ప్రకటనను ఇరు దేశాల రాజధానులలో ఏకకాలంలో విడుదల చేశారు.

తైవాన్‌లోని దౌత్యప్రతినిధి కార్యాలయాన్ని మూసివేయడానికి మలేసియా ప్రభుత్వం నిర్ణయించినది. కౌలాలంపూర్‌లోని తైవాన్ దౌత్యకార్యాలయాన్ని కూడా మూసివేయవలసిందిగా ఉత్తర్వు చేసినట్టు సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

ప్రస్తుతం పెకింగ్‌లోఉన్న మలేసియా ప్రధాని తున్‌అబ్దుల్ రజాక్, చైనాప్రధాని చౌఎన్‌లై సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు.

## చేనేత రిబేట్ బాకీల చెల్లింపునకై విజ్ఞప్తి

వరంగల్, జూన్ 1

రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు యివ్వవలసిఉన్న రిబేట్ బకాయాలను జూన్ మొదటి వారంలో ఇప్పించాలని వరంగల్‌జిల్లా చేనేత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కూచన రాజిరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

హైకో రజతోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి ఈ బకాయాలను నెం రోజులలోపుగా ఇప్పించడానికి వాగ్దానం చేశారని పేర్కొంటూ ఆయన, నెలలు గడుస్తున్నా వాటిని ఇవ్వకపోవడంపట్ల విచారం వ్యక్తంచేశారు.

ఈ బకాయాలు రాకపోవడంవల్ల చేనేత సహకార సంఘాలు పారిశ్రామికులకు పనులు కల్పించలేక పోతున్నాయని ఆయన తెలియజేశారు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal M.M.E.P. Editor: Gora Sastry

హాన్సి కార్పొరేషన్ లిమిటెడ్, 16 బొంబాయి పనాదార్ మార్గ్, బొంబాయి 400023

Raton Barrai FCI 189

ముఖ్యడీలర్లు: ఎంబ్రాయిడరీ మార్టు, 39, చంపాగల్లి, ఎం. జె. మార్కెట్, బొంబాయి-400002 (టెలి నెం: 315125, 318929)